Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4
సంచిక : 44

శనివారం
జూలై,22,2023


పేజీలు - 8 వెల- రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

### అమెరికాలో భారతీయ విద్యార్థినిపై పిడుగుపాటు..

## యువతి పరిస్థితి విషమం



హైదరాబాద్,జూలై,21: అమెరికాలో చ దువుకుంటున్న ఓ భారతీయ విద్యార్థిని పిడుగు పాటుకు గురైంది. ప్రస్తుతం జీవన్మరణ పోరా టం చేస్తోంది. బాధితురాలు సుశ్రూణ్య కోడూ రు(25) యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్‌లో ఇన్ఫ ర్మేషన్ టెక్నాలజీ మాస్టర్స్ చేస్తోంది. జులై మొద టివారంలో ఆమె తన స్నేహితులతో కలిసి స్థానిక పార్కులోని ఓ కొలను వెం బడి నడుచుకుంటూ వెళుతుండగా పిడుగుపడింది. దీంతో, ఆమె కొలనులో పడిపోయింది. ఈ క్రమంలో సుమారు 20 నిమిషాల పాటు గుండె లయ తప్పడంతో సుశ్రూణ్య మెదడు దెబ్బతిని కోమాలోకి వెళ్లిపోయింది. సుదీర్ఘ కాలం వైద్యం అందించాల్సి ఉంటుందని సుశ్రూణ్య బంధువు సురేంద్రకుమార్ కొత్త పేర్కొన్నారు.



### గుజరాత్ హైకోర్టు నుంచి

## చిత్రవిచిత్రాలు చూస్తున్నాం'

### రాహుల్ గాంధీ కేసులో సుప్రీంకోర్టు సంచలన కామెంట్స్..

న్యూఢిల్లీ,జూలై,21: రాహుల్ గాంధీ దాఖలు చేసిన మోదీ ఇంటిపేరు పరువు నష్టం కేసులో గుజరాత్ ప్రభుత్వానికి, బీజేపీ నేత పూర్ణేష్ మోదీకి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను తిరిగి ఆగస్టు 4న చేపడతామని ప్రకటించింది. గుజరాత్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇప్పటికే ఒక పార్లమెంట్ సమావేశంలో పాల్గొనే అవకాశాన్ని రాహుల్ కోల్పోయారని, ఆయనకు తాత్కాలిక ఉపశమనం ఇవ్వాలని రాహుల్ తరపు న్యాయ వాది అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తి చేశారు.

రాహుల్ గాంధీ దాఖలు చేసిన మోదీ ఇంటిపేరు పరువు న ష్టం కేసులో గుజరాత్ ప్రభుత్వానికి,బీజేపీ నేత పూర్ణేష్ మోదీకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

కేసు విచారణను తిరిగి ఆగస్టు 4న చేపడ తామని ప్రకటించింది. గుజ రాత్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.

ఈ కేసులో ఇప్పటికే ఒక పార్లమెం ట్ సమావేశంలో పాల్గొనే అవకాశాన్ని రాహుల్ కోల్పోయారని, ఆయన కు తాత్కాలిక ఉపశమనం ఇవ్వాలని రాహుల్ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తి చేశారు. అయితే గుజరాత్ హైకోర్టు తీర్పు వంద పేజీలు ఉందని, దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు న్యా యమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు.

ఈ మధ్యకాలంలో గుజరాత్ హైకోర్టు నుంచిచిత్ర వి



చిత్రమైన ఘటనలు చూస్తున్నామని వ్యాఖ్యానించారు. ఒక దశలో ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటానని జస్టిస్ గవాయ్ అన్నారు. తనసోదరుడు,తనతండ్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారనే విషయాన్ని న్యాయ మూర్తి ప్రస్తావించారు. కాని,రెండుపక్షాలు ఆయన కేసు విచారణ చేపట్టడంపై అభ్యంతరం చెప్పలేదు.

### బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలను

## స్వీకరించిన కిషన్ రెడ్డి..



- భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి
- అభిమానులు ఇచ్చిన ఖడ్గం ఎత్తి చూపిన కేంద్ర మంత్రి
- కిషన్ రెడ్డి వెంట ఈటల రాజేందర్, రఘునందన్ రావు
- బషీర్ బాగ్ లో కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

*హైదరాబాద్,జూలై,21: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి ఈరోజు బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చింతల ప్రభాకర్ రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని కిషన్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక కార్యకర్త ఇచ్చిన ఖడ్గాన్ని ఆయన ఎత్తి చూపారు. అక్కడి నుంచి బషీర్ బాగ్ లోని కనకదుర్గ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఇతర నేతలతో వచ్చిన కిషన్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.*

అక్కడికి భారీ సంఖ్యలో కార్యకర్తలు వచ్చారు. ఓకార్యకర్త ఇచ్చినఖడ్గాన్ని ఆయన చార్మినార్ ముంగిట ఎత్తి చూపెట్టారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి అంబర్‌పేటలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి బషీర్ భాగ్‌లోని కనకదుర్గ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎదురుగా ఉన్నతెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పిస్తారు. ఈ ఉదయం 11.45 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కిషన్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, తెలంగాణ ఏర్పడిన 2014లో ఓసారి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించారు.

### రోజులానే తుంపర్లు పడతాయనుకున్నాం

- మంత్రి సబిత

హైదరాబాద్,జూలై,21: రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం నిన్న స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అయితే, ప్రకటన చేసే సమయంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అందరూ స్కూళ్లు, కాలేజీలకు వెళ్లిన తర్వాత సెలవంటూ చేసిన ప్రకటనపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జోరున కురుస్తున్న వానలో చచ్చీచెడీ స్కూళ్లలో దిగబెట్టి వచ్చాక ప్రకటన చేయడాన్ని నిలదీస్తున్నారు. వరంగల్‌కు చెందిన ఎల్.శ్రీనివాస్ అనే వ్యక్తి అయితే ఇదే విషయమై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నేరుగా ఫోన్ చేశాడు. పిల్లలు స్కూళ్లకు వెళ్లాక సెలవులు ప్రకటించడం వల్ల ఫలితమేంటని ప్రశ్నించాడు.

### ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు

## ప్రభుత్వం సిద్ధం: సీఎం

### భారీ వర్షాల నేపథ్యంలో సీఎస్‌కు సీఎం కేసీఆర్ కీలక ఆదేశాలు

**తక్షణ చర్యలు తీసుకోవాలని సూచన**

**సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

*హైదరాబాద్,జూలై,21: గోదావరి నది పరీవాహక ప్రాంతం ఎగు వన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావ రి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రభుత్వం మొదటి ప్రమా ద హెచ్చరికను జారీ చేసింది. ఈ నేపథ్యంలో చేపట్టవలసిన అ త్యవసర చర్యల కోసం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పలు ఆదేశాలు జారీ చేశారు.*



పోలీసు సహా ప్రభుత్వ యంత్రాంగాన్ని, సంబంధిత శాఖలను అప్రమత్తం చేస్తూ తక్షణ చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. భద్రాచ లంలో ముంపుకు అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా యుద్ధప్రాతిపాదికన సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గతంలో వరదల సందర్భంగా పనిచేసిన అధికారుల సేవలను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు.

### గోదావరి వరదపై

## మంత్రి పువ్వాడ సమీక్ష..

### ముంపు ప్రాంత ప్రజలను తరలించాలని ఆదేశం



**ఖమ్మం,జూలై21:** గోదావరి కి వస్తున్న వరద వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగాఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశించారు. గోదావరి వరదల నేపథ్యంలో మంత్రి పువ్వాడ శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి పై నుంచి వరద ఉధృతి పరిస్థితులను కలెక్టర్‌తో కలసి పరిశీలించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ఉధృతిని బట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపునకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ప్రజలు రాకపోకలు చేయకుండా నియంత్రణ చేయాలని పేర్కొన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులను తక్షణమే గుర్తించి ముందస్తుగా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. లోతట్టు రహదారుల వద్ద బారికెడ్లు ఏర్పాటుచేసి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని వెల్లడించారు. వచ్చే రెండు నెలలు ఇదే పరిస్థితిని కొనసాగించాలని కోరారు. గోదావరి పరివాహ ప్రాంతాల్లో ప్రజలు ఎవరూ సంచరించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### రాజకీయ కారణాలతోనే

## వివేకా హత్య..

### వాంగ్మూలంలో షర్మిల కీలక వ్యాఖ్యలు!




**హైదరాబాద్,జూలై21:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై వైఎస్ఆర్‌టీపీ చీఫ్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకా హత్యకు ఆర్థిక వ్యవహారాలు కారణం కాదని, పెద్ద విషయం ఉందనిఅన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ హత్య జరిగిందని చెప్పారు. ఈ మేరకు గతేడాది అక్టోబర్ 7న సీబీఐకి షర్మిల వాంగ్మూలమిచ్చారు. ఈ నేపథ్యంలో షర్మిలను 259వ సాక్షిగా పేర్కొంటూ కోర్టుకు ఆమె వాంగ్మూలాన్ని సీబీఐ సమర్పించింది. "నా వద్ద ఆధారాల్లేవు కానీ రాజకీయ కారణాలతోనే వివేకా హత్య జరిగింది. హత్యకు కుటుంబ, ఆర్థిక వ్యవహారాలు కారణాలు కాదు.. పెద్ద కారణం ఉంది. అవినాశ్ రెడ్డి కుటుంబానికి వ్యతిరేకంగా వివేకా నిలబడటమే కారణం కావొచ్చు. వారికి అడ్డొస్తున్నారని మనసులో పెట్టుకోవచ్చు" అని తన వాంగ్మూలంలోషర్మిల చెప్పారు. "హత్యకు కొన్ని నెలల ముందు బెంగళూరు లోని మా ఇంటికి వివేకా వచ్చారు. కడపఎంపీగా పోటీ చేయాలని ఆయన నన్ను అడిగారు. ఎంపీగా అవినాశ్‌పోటీ చేయొద్దని కోరుకుంటున్నట్లు చెప్పారు. అతడికి టికెట్ ఇవ్వకుండా ఎలాగైనా జగన్‌ను ఒప్పిద్దామని కోరారు" అని వివరించారు. అయితే ఎంపీగా పోటీకి మొదట తాను ఒప్పుకోలేదని, బాబాయ్ పదేపదే ఒత్తిడి చేయడంతో సరే అన్నానని వివరించారు. "ఎంపీగా వివేకా పోటీ చేయకుండా మీపై ఎందుకు ఒత్తిడి తెచ్చారు?"అని సీబీఐ ప్రశ్నించగా.. "బహుశా ఎమ్మెల్సీగా ఓడిపోయినందున ఎంపీగా పోటీకి ఆయన ఆసక్తి చూప కపోయుండవచ్చు. విజయమ్మపై వివేకా పోటీ చేశాక కొంతదూరం పెరిగింది. ఆ కారణంగా ఎలాంటి టికెట్ దక్కకపోవచ్చని వివేకా భావించారు" అని షర్మిల బదులి చ్చారు. "నాకు తెలిసినంతవరకు ఎమ్మెల్సీగా వివేకా ఓటమికి అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొందరు సన్నిహితులే కారణం. కుటుంబంలో అంతా బాగున్నట్లు బయటకు కనిపించినా.. లోపల కోల్డ్‌వార్ ఉండేది" అని కీలక వ్యాఖ్యలు చేశారు.

### ప్రజానాడి




### అరగంటలో మూడు భూకంపాలు..

## వణికిపోయిన జైపూర్



జైపూర్,జూలై,21: రాజస్థాన్ రాజధాని జైపూర్ వరుస భూకంపాలతో వణికి పోయింది. ఈ తెల్లవారుజామున 4.09 నుంచి 4.23 గంటల మధ్య మూడు భూకంపాలు సంభ వించాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 3.1 నుంచి 4.22 మధ్య ఉంది. భూకంప కేంద్రం భూఉపరితలానికి 10 కిలోమీటర్ల లోతున ఉన్నట్టు అధికారులు తెలిపారు. మంచి నిద్రలో ఉన్నప్పుడు భూప్రకంపనలు రావడంతో ప్రజలు ఏం జరుగుతోందో తెలియక హడలిపోయారు. కొందరు రోడ్లపైకి పరుగులు పెట్టారు. అయితే, ఈ భూకంపాల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలుస్తోంది. భూకంపంపైరాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజెస్పందిస్తూ జైపూర్‌తో పాటు ఇతరప్రాంతాల్లో కూడా భూకంపం సంభవించినట్టు తెలిపారు.

### మణిపూర్ ఘటన: మహిళలను నగ్నంగా ఊరేగించిన కేసులో...

## నిందితుడి ఇంటిని కాల్చేసిన స్థానికులు

### ఈ కేసులో ఇప్పటిదాకా నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ,జూలై,21:** మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరే గించి, అత్యాచారం చేసిన అమానవీయ ఘట న దేశాన్ని కుదిపేస్తోంది. మే4వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసు లో ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్టు చేసిన ట్టు మణిపూర్ పోలీసులు తెలిపారు. మిగతా వారిని పట్టుకునేందుకు గాలిస్తు న్నామన్నారు. మరోవైపు ఈ కేసులో ఓనిందితుడి ఇంటికి స్థానికులు నిప్పు పెట్టి కాల్చేశారు.



రాష్ట్రంలో ఇలాంటి ఘటనలకు చోటు లేదని మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ స్పష్టం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఈఎస్ఐ డాక్టర్ల సర్దుబాటు వద్దు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

**కాగజ్ నగర్ జూలై 21 (ప్రజామంటలు):**
జిల్లాలో ఏకైక పారిశ్రామిక ప్రాంతమైన కాగజ్ నగర్ టౌన్ లో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్లో రోజు రోజుకు ఉన్న డాక్టర్లను, ఇతర ఉద్యోగులను సర్దుబాటు పేరుతో ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ల పేరుతో పంపుతూ కాగజ్ నగర్ లో ఉన్న కార్మికులకు వైద్య సేవలను అందకుండా చేస్తున్న వైఖరిని రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. తక్కువ జీతాలతో జీవితం ఎల్లదీస్తున్న కార్మికులు వైద్యానికి ప్రైవేట్ వైద్యం భారంగా ఉంటుందని వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ గారు ఒక ప్రకటన లో తెలిపారు, ఈఎస్ఐ హాస్పిటల్ లో ఉండవలసిన డాక్టర్లందరినీ వెనుకకు రప్పించాలని కార్మికులకు మెరుగైన వైద్యసేవలందిచాలని సంఘం ఏకగ్రీవంగా డిమాండ్ చేసిందని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు లేఖ రాస్తున్నట్టు తెలిపారు.

## చిన్నాపూర్ ఇన్చార్జి సర్పంచిగా బుర్ర మమత



**బుగ్గారం జూలై 21 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామ ఇన్చార్జి సర్పంచిగా శుక్రవారం బుర్ర మమతకు మండల పంచాయతీ అధికారి అఫ్జల్ చేతుల మీదుగా బాధ్యతలు అప్పగించారు. చిన్నాపూర్ మాజీ సర్పంచ్ దమ్మ లత శ్రీ నర్సింగం ఈనెల 11న రాజీనామా చేయడంతో ఉపసర్పంచ్ కి సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించారు. జిల్లా కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వుల ప్రతిని ఆ గ్రామ వార్డు సభ్యులు, ప్రజల సమక్షంలో మండల అధికారులు శుక్రవారం బుర్ర మమతకు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, పలువురు వార్డు సభ్యులతో పాటు గ్రామ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణులకు వెన్నుదన్ను 'దీగోజు నర్సింహచారి'

మానవాళి మనుగడకు ఉత్పత్తి కులాల శ్రమ అనిర్వచనీయం.సృష్టికి పంచభూతాలు ఎంత ముఖ్యమో అదే స్థాయిలో సమాజ గమనంలో పంచదాయి కులాల సేవలు కూడా అంతే ముఖ్యం. కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకారులు ఉత్పత్తి శ్రామిక కులాల మేలి కలయిక విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం. దార్శనికులు, సంస్కరణ వాది,మహోన్నతమైన స్వరూపం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వీరి కులదైవం. ఇంతటి ఉన్నతమైన ఈ సామాజిక వర్గంలో పంచదాయి (ఐదు) కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులు క్షుణ్ణంగా తెలిసిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ జనగామ జిల్లా కేంద్రానికి చెందిన దీగోజు నర్సింహచారి విశ్వబ్రాహ్మణ జాతి ఐక్యత,అభివృద్ధి, సంక్షేమానికి వెన్ను దన్నుగా నిలుస్తున్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం రైతాంగ సాయుధ పోరుకు కేంద్ర బిందువైన కడవెండి గ్రామంలో దీగోజు శ్రీరాములు, సత్తెమ్మ దంపతులకు నర్సింహచారి జన్మించారు. 1983 వసంతం నుండి కడవెండి గ్రామంలో ప్రారంభమైన సేవా ప్రస్థానం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా జిల్లా, రాష్ట్రస్థాయికి చేరుకుని విస్తరించాయి. పుట్టి పెరిగిన కడవెండి గ్రామంలో నాగళ్ల కూలీ రేట్ల కోసం యువకుడిగా ఉన్న తరుణంలోనే పోరు సల్పిన యువకిశోరం నర్సింహాచారి. విశ్వకర్మ సామాజిక వర్గంలో గల నిరుపేదల ఆడబిడ్డల వివాహాలు సంఘం ఆధ్వర్యంలో ఎన్నో తన చేతుల మీదుగా జరిపించి పెద్ద దిక్కుగా నిలిచారు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విశ్వకర్మ చేతి వృత్తిదారులను ఏకం చేశారు. జనగామలో 1996లో భారీ బహిరంగసభ జరిపి విశ్వకర్మీయులలో ఐక్యతను, చైతన్యాన్ని తీసుకొచ్చిన నాయకుడు దీగోజు నర్సింహచారి. జనగామ జిల్లా కేంద్రంలో కుర్మ వాడలో విశ్వబ్రాహ్మణ భవనం నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు.

జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో మానవాళిని అతలాకుతలం చేసిన కరోనా విజృంభిస్తున్న వేళ ఇంటి యజమానిని కోల్పోయి పుట్టెడు దుఃఖంతో ఉన్న పేద విశ్వకర్మ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికంగా ఆదుకున్న గొప్ప మానవతావాది నర్సింహచారి. లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామంలో విద్యుదాఘాతానికి గురై కట్టుకున్న భార్యను తోటి సహోదరుడిని కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అపద్బాంధవులు నర్సింహచారి. నర్మెట మండలం హనుమంతపూర్ గ్రామంలో కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన విశ్వకర్మ అనాధ పిల్లలను అక్కున చేర్చుకుని ఆర్థిక సాయం చేసిన సహృదయులు నర్సింహచారి.

కరోనా సమయంలో పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించి నర్సింహాచారి దాతృత్వం చాటుకున్నారు. పాము కాటుకు బలైన కుటుంబాలకు, పిల్లలకు సంఘ సభ్యుల సహకారంతో విరాళాలు పోగు చేసి అందజేసారు. హన్మంతపురం, బచ్చన్నపేట,పసరమడ్ల, ఈరవెన్ను, కుందారం లాంటి అనేక గ్రామాల్లో పేద విశ్వకర్మ కుటుంబాల శుభకార్యాలకు ఆర్థికంగా చేయూతనిచ్చిన స్వచ్ఛంద సేవకులు నర్సింహచారి. వివిధ సంఘాలు నిర్వహించిన పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొని విశ్వకర్మ జాతి ప్రత్యేకతలు, విశిష్టతలు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించే స్వభావ సిద్ధ నాయకులు నర్సింహచారి. జనగామ జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ ఏర్పాటు చేయుటలో ముఖ్యపాత్ర పోషించి న్యాయమైన రేట్ల ధరల పట్టికను తయారు చేసి వడ్రంగి వృత్తి పని వారిని సంఘటితం చేశారు. విశ్వబ్రాహ్మణ ఐక్యతకు ఎంతగానో శ్రమిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ సభాపతి సిరికొండ మధుసూదన చారి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్,రెడ్ స్టార్ సినీ దర్శకులు ఆర్. నారాయణమూర్తి లాంటి పలువురు ప్రముఖులను పలు సందర్భాల్లో కలిసి విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ కావాలని నినదిస్తున్న ఉద్యమ గొంతుక నర్సింహచారి.

మలి విడత తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ చారి సంస్మరణ సభ జనగామలో ఏర్పాటు చేశారు. సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, వాగ్గేయకారుడు గోరెటి వెంకన్న, ప్రముఖ గాయనీ మధుప్రియ వంటి ప్రముఖులను పిలిపించి సభ ఘనంగా నిర్వహించిన ఘనాపాటి నర్సింహచారి. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, శ్రీకాంతాచారి జయంతి వర్ధంతులు క్రమం తప్పకుండా సంఘ సభ్యులతో కలిసి నిర్వహిస్తున్నారు నర్సింహచారి. జనగామ జిల్లా స్థాయిలో అందరికి ఒకరు ఒకరికి అందరు అనే సహకార సంఘ సూత్రంతో విశ్వకర్మ పరపతి సంఘాన్ని స్థాపించారు. వృత్తిదారులకు ఆర్థిక స్వావలంబన



సాధించే దిశలో సంఘం వంద పైచిలుకు సభ్యులతో కొనసాగుతుంది. మలిదశ తెలంగాణ ఉద్యమం, జనగామ జిల్లా సాధన ఉద్యమంలో తెలంగాణ జెఎసి,జనగామ జిల్లా జెఎసి పిలుపునందుకుని రిలే నిరాహారదీక్షలు, వంటా వార్పు,సకల జనుల సమ్మె లాంటి అనేక ఉద్యమాల్లో విశ్వబ్రాహ్మణులను భాగస్వామ్యం చేసి ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న సామాజిక ఉద్యమకారులు నర్సింహచారి. దీగోజు నర్సింహచారి సహధర్మచారిణి విజయ, కుమారులు, కోడండ్లు, దీగోజు కిషోర్ చారి,హరిత, దీగోజు రామాచారి, శిరీష, కుమార్తెలు అల్లులు ఆర్. శోభారాణి, ఆంజనేయులు చారి, కె. సంధ్యారాణి, దిలీప్, మనమళ్లు మనవరాండ్లతో పాటు విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారందరూ తన వాళ్లేనని భావిస్తూ వసుదైక కుటుంబంగా సాగిపోతున్న మనసున్న మారాజు. జనగామ జిల్లా ఏర్పడిన నుండి జిల్లా సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్న నర్సింహచారి విశ్వకర్మ సమాజానికి వెలకట్టలేని విశేషమైన సేవలు అందిస్తూ, నాటి నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు.

(దీగోజు నర్సింహచారి, విజయ షష్టిపూర్తి మహోత్సవం సందర్భంగా ఈ వ్యాసం)

**గుడికందుల కృష్ణ, రిపోర్టర్, ప్రజామంటలు, జనగామ**

## లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ జిల్లా 320ఎఫ్ గవర్నర్ నడిమల్లి వెంకటేశ్వర రావుకు జనగామలో ఘనస్వాగతం



**జనగామ జూలై 21 (ప్రజామంటలు):**
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ అమెరికా లోని బోస్టన్ నగరం నందు జిల్లా 320ఎఫ్ గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేసి తిరిగి స్వదేశానికి చేరుకొని నేరుగా జనగామకి వచ్చిన నడిమల్లి వెంకటేశ్వర రావు కి జనగామ ప్రాంత లయన్స్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఉదయం జనగామ శివారు నందన్ గార్డెన్స్ చేరుకొని అక్కడి నుండి బ్యాండ్ బాజాలతో నృత్యాలతో సుమారు 50 కార్ల కాన్వాయ్ తో జనగామ బస్ స్టాండ్ చేరుకోగా లయన్స్ సభ్యుల స్వాగతం పలికి నెహ్రూ పార్క్ వరకు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఓపెన్ టాప్ కార్లలో వెళ్లారు. బానాపురం అయ్యప్పస్వామి దేవాలయంలో వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతంతో ఆహ్వానించి స్వామి వారికి అర్చన కార్యక్రమాలు నిర్వహించి స్వామి ఆశీస్సులు అందుకున్నారు. డిస్ట్రిక్ట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మీల్స్ ఆన్ వీల్స్ రోజు అల్పాహార వితరణ పంపిణీ మాతా శిశు సంరక్షణ కేంద్రం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పసరమడ్ల, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకి స్కూల్ బ్యాగ్స్ వితరణ కార్యక్రమం మొక్కలను నాటారు. రీజియన్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. జనగామ పూర్వ జిల్లా గవర్నర్లు, క్లబ్బులు సారథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య, డి. లవ కుమార్ రెడ్డి, డిసిఎస్ వెంకటరమణ రెడ్డి, డిసిటి గోపాల్ రావు, సి. ఉపేందర్ రెడ్డి, ప్రసాద్ రావు, రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, రాజశేఖర్ రెడ్డి, మీల్స్ ఆన్ వీల్స్ కో ఆర్డినేటర్, జోన్ చైర్మన్ జైన రమేష్, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, సిద్ధిమల్లయ్య, నరేందర్, రవీందర్, పప్పు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు నిలిచిన రాకపోకలు



**జనగామ జూలై 21 (ప్రజామంటలు):**
జనగామ మండలం గోపిరాజుపల్లి నుండి కేశిరెడ్డిపల్లి గ్రామాల మధ్య మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు, నిలిచిన రాకపోకలు, ఇసుకవాగు వద్ద రోడ్డు మొత్తం కొట్టుకపోగా గోపిరాజు పల్లి గ్రామ ప్రజలతో కలసి కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల నర్సిరెడ్డి, దాసరి శేఖర్ ఆధ్వర్యంలో వ్యవసాయదారులకు ఇబ్బంది కలవకుండా దారిని వెంటనే మర్మతులు చేపట్టాలని తహసీల్దారు, ఎంపిడిఓ లకు వినతిపత్రం అందజేసారు.

## ఆదివాసి మహిళల నగ్న ఊరేగింపుపై బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

**- మణిపూర్ ఘటనపై సామాజిక మహిళా సంఘాల నిరసన**



**జనగామ జూలై 21 (ప్రజామంటలు):**
బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కోరుతూ సామాజిక మహిళా ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ మహిళా సంఘం సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని రాష్ట్ర నాయకురాలు పల్లేర్ల లలిత మహిళ నాయకులు కల్యాణి, రజిత మాట్లాడుతూ.... గత మూడు నెలలుగా మణిపూర్ లో మతవిద్వేషాలు రెచ్చగొట్టి పదుల సంఖ్యలో ప్రాణాలు బలిగావటానికి మతోన్మాద బిజెపి సర్కార్ వైఫల్యమేనన్నారు. ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగింపుకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. ఆ దుండగులను బిజెపి ప్రభుత్వం రెచ్చగొట్టిన విద్వేషాల వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. మూడు నెలలుగా నోరు మెదపని ప్రధాని నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు చెంప చెల్లుమనేలా వార్నింగ్ ఇచ్చిన తర్వాత మౌనం వీడి మాట్లాడాడని చెప్పారు. మణిపూర్లో నరమేధానికి బిజెపి అనుసరించిన విధానాలే కారణమన్నారు. అనునిత్యం భారత మాతాకీ జై అంటూ భారత మహిళలను నగ్నంగా ఊరేగించడం అది బిజెపి పాలిత రాష్ట్రాల్లో వారి నీచపు సంస్కృతికి నిదర్శనం అని చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈ సంఘటనలు రోజురోజుకీ పెట్రేగిపోతున్నాయని విమర్శించారు. బేటి బచావో బేటి పడావో అని మాట్లాడుతున్న మోడీ మహిళలు నగ్నంగా ఊరేగింపు చేస్తే ఎందుకు నోరు విప్పలేదన్నారు. పౌర సమాజం మేల్కొని ఈ మతోన్మాద పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శోభ, సునీత, ప్రభావతి, లక్ష్మి, రేణుక, సుగుణ, మౌనిక సుజాత, విజయ హేమలత, లక్ష్మి శిరీష బాలమణి పాల్గొన్నారు.

## మణిపూర్ స్త్రీలను అసభ్యకరంగా ఊరేగించి, చంపిన దుండగును శిక్షించాలి

**- దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయినప్పటికీ ఇలాంటి దురాగతాలు జరగటం సమాజానికి సిగ్గుచేటు**

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్**

**హుస్నాబాద్ జూలై 21 (ప్రజామంటలు):**
ఇటివలనే గగనయానం పేరుతో చంద్ర మండలాన్ని సైతం అందిపుచ్చుకున్న సంపూర్ణ సర్వమతల సమ్మేళనంతో కలిగి ఉన్న భారతదేశంలో సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ లో ఇద్దరు స్త్రీలను నగ్నంగా ఊరేగించి వారిని మానభంగం చేసిన దుండగులు స్త్రీలను అతికిరాతకంగా చంపేసి తగులబెట్టిన తీరును భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మణిపూర్ లోని రెండు జాతుల మధ్య వైరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చోద్యం చూస్తూ ఊరుకుంటున్నారని బిజెపి ప్రభుత్వపాలన పనితీరుపై గడిపె మల్లేశ్ ధ్వజమెత్తారు. మణిపూర్ లో కేవలం 34 లక్షల మంది నివసిస్తున్న మణిపూర్ రాష్ట్రాన్ని రావణా కాష్టం లాగా మార్చి అక్కడ నివసిస్తున్న గిరిజనులను చర్చిలను తగలబెట్టడం స్త్రీలను గౌరవించని సమాజాలు రాతియుగంలో కూడా ఉండబోవు అని, నాగరిక సమాజానికి ఇటువంటి చేష్టలు తలదించుకునేలా ఉన్నాయని ఇటువంటి అనాగరిక చర్యలను దేశంలోని ప్రతి పౌరుడు ముక్తకంఠంతో ఖండించాలని గడిపె మల్లేశ్ కోరారు. తక్షణమే రాష్ట్రపతి, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి శాంతి కమిటీ ద్వారా ప్రజలలో గూడు కట్టుకుని ఉన్న అభద్రతా భావాన్ని తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75



ఏళ్లు అయినప్పటికీ ఇలాంటి దురాగతాలు జరగటం సమాజానికి సిగ్గుచేటని, ఆధునిక ప్రపంచం ముంగిట భారతదేశ పరువు ప్రతిష్టలు ఈ సంఘటనతో మంట మంటగలిశాయని గడిపె మల్లేశ్ అన్నారు. స్త్రీల పట్ల దుండగులు చేసిన ఘటనలో దోషులు ఎంతటివారైనా అనాగరికులను గుర్తించి కఠినంగా శిక్షించి భారతదేశ వ్యాప్తంగా భవిష్యత్తులో ఇటువంటి చర్యలు జరగకుండా చూడవలసిన బాధ్యత స్థానిక రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలదేనని గడిపె మల్లేశ్ గుర్తు చేశారు.

## ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**జనగామ జూలై 21 (ప్రజామంటలు):**
టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించారు. జనగామ మండలం అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు జనగామ జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసం పల్లి లింగాజి, ఓబీసీ జనగామ జిల్లా ప్రెసిడెంట్ లోకుంట్ల ప్రవీణ్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు కట్ట కృష్ణ, జనగామ ఎండి జాఫర్, మండల ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్, వట్నాల రామకృష్ణ, గుజ్జుల మధు, ఎండి సర్వర్, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యాసారపు పరుశరాములు, మేకల గిరి పాల్గొన్నారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు ఆర్డీవో కే. నర్సింహమూర్తి



**జగిత్యాల జూలై 21 (ప్రజామంటలు):**
వయోవృద్ధులను వేధిస్తే,నిరాదరణకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కే నర్సింహ మూర్తి అన్నారు. శుక్రవారం జగిత్యాల ఆర్డీవో ఛాంబర్ లో నూతనంగా ఆర్డీవో గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. సీనియర్ సిటీజన్స్ పిలుపు పుస్తకాలను బహుకరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.... వయోధికుల సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం వృద్ధ తల్లిదండ్రులను వేధింపులకు, నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నుంచి 6 మాసాల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సలహాదారు, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్. దేశాయ్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్, పట్టణ అధ్యక్షుడు పి. సతీష్ రాజ్, కార్యదర్శి మానాల కిషన్, యూసుఫ్, యాకూబు, ఎక్బాల్, వి. ప్రకాష్ జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటీజన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నర్మెట్ట మండలం అధ్యక్షుడిగా కొన్నే రాజు మండల యూత్ అధ్యక్షుడిగా కొనే సురేష్ నియామకం



**నర్మెట్ట జులై 21 (ప్రజామంటలు):** వ్యవస్థాపక అధ్యక్షులు ఆకారపు మోహన్ ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ ఏనుగుతల యాదగిరి ఆద్వర్యంలో జనగామ జిల్లా కన్వీనర్ నర్మెట్ట, మచ్చుపహాడ్, గ్రామానికి చెందిన, రాయారపు నాగరాజు, బాలరాజు నియమించారు. నర్మెట్ట మండలం అధ్యక్షుడిగా కొన్నే రాజును, మండల యూత్ అధ్యక్షుడిగా కొనే సురేష్ ని నియమించడం జరిగింది. ఈ కమిటీ సభ్యులు అన్ని మండలాలలో గ్రామాలు బలోపేతం కావాలంటే గ్రామ కమిటీలు వేయాలని సూచించడం జరిగింది. వీరు ఎన్నికైన తర్వాత రాష్ట్ర అధ్యక్షుడు ఆకారం మోహన్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి రాయారపు ఉపేందర్, నర్మెట్ట మండల నాయకులు నాంపెల్లి అశోక్ జనగామ నియోజకవర్గ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి నర్మెట్ట నుండి బయలుదేరి వెళ్లిన కిసాన్ మోర్చా, బీజేవైఎం నాయకులు



**నర్మెట్ట జులై 21 (ప్రజామంటలు):** బిజెపి మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నాంపల్లి పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించబోతున్న శుభ సందర్భంగా దరావత్ రాజు నాయక్ పార్టీ జెండా ఊపి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అవినాష్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మధు, వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు చెవుల రాజు, రాజబోయిన జహంగీర్, అంకోజ్ ఆంజనేయులు, కిరణ్, నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు చెల్లం శంకరయ్య, కొన్నే రాజు, కరుణాకర్ జీరా కుమార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## రాబోవు రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



**సికింద్రాబాద్ జులై 21 (ప్రజామంటలు):** రాబోవు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి, అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి, మాజీ ఎన్.డీ.ఎమ్.ఏ వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం నాంపల్లి లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర నూతన బీజేపీ అద్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మర్రి, అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలోని బీఆర్ఎస్ నియంత పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు చావు దెబ్బ తప్పదన్నారు. మర్రి శశిధర్ రెడ్డి తో పాటు సనత్ నగర్ కు చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికను కరచిన శునకం



**కోరుట్ల టౌన్ జులై 21 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ఈ మధ్య కుక్కలు మనుషులపై దాడులు చేస్తున్న సందర్భాలు మనం చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలోనే కోరుట్ల పట్టణం లోని గోదాం కూరగాయల మార్కెట్ ప్రాంతంలో పట్టణానికి చెందిన గొల్లపల్లి దక్ష (7)ను వీధి కుక్క దాడి చేసి గాయపర్చడం జరిగింది. వివరాల్లోకి వెళితే బాలిక తండ్రి తో కలిసి కూరగాయల దుకాణం దగ్గర ఆగి ఉన్న సమయంలో అక్కడే తిరుగుతున్న కుక్క కరవడం వల్ల దక్షకు గాయ్యాలయ్యాయి. ఇది గమనించిన తండ్రి బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో స్థానికులలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇప్పటికైనా బల్దియా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఉపాధిహామీ గ్రామీణ పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల జూలై 21 (ప్రజామంటలు):** ఉపాధి హామీ గ్రామీణ పథకం కింద అమలయ్యే పనులను వేగవంతంగా పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత సముదాయాల భవనంలోని సమావేశ మందిరం లో జిల్లా గ్రామీణ అబివృద్ది అధికారి, వ్యవసాయ అధికారి, హార్టికల్చర్ అధికారుల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పనులపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులు, చిన్న, సన్నకారు రైతులు మాత్రమే ఈ కార్యక్రమాలకు అర్హులని, ఎంచుకున్న లబ్దిదారులకు 5 ఎకరాలలోపు మాత్రమే ఉండాలని తెలిపారు. లబ్దిదారులను వీలైనంత త్వరగా ఎంపిక చేసుకొని జాబ్ కార్డులు మంజూరు చేయాలని, ఎస్టిమేట్ జనరేట్ చేసి ఫిట్టింగ్ మరియు ఇన్స్టాలేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద పూలు, పండ్ల తోటలు పెంచుటకు అనుగుణంగా భూమికి మట్టి పరీక్షలు చేయించాలని, గుంటలు తవ్వడానికి అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్దిదారురులకు అందించే రాయితీని నగదు రూపంలో రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేయబడతాయని తెలిపారు. విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం కల్పించే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటికి ఎటువంటి ఇబ్బంది లేదని, కుంటలలో నీరు ఎప్పుడు నిల్వ ఉంటుందని తెలిపారు. గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో ఎం.పి.పి.లు,, జెడ్పి టిసిలు, ఏ.ఈ.ఓ.లు, ఏ.పి.ఓ. లు ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ పంచాయతి ద్వారా గ్రామాలలో టాం-టాం వేయించే విధంగా సర్పంచ్, కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే రైతు వేదికలు, క్లస్టర్ వారీగా, గ్రామాల వారిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంగలాపూర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో టీటీడీ అధికారులు ఆలయ అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు మంజూరు

### - పరిశీలించిన టీటీడీ అధికారులు

**గొల్లపల్లి జూలై 21 (ప్రజామంటలు):** మండలంలోని రెండు ఆలయాల అభివృద్ధికి టీటీడీ రూ. 20 లక్షల నిధులను మంజూరు చేయగా శుక్రవారం టిటిడి అధికారులు పరిశీలించారు. మండలంలోని వెంగలాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం, రాపల్లలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయలను టిటిడి అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి టీటీడీ ఒక్కో దేవాలయానికి రూ.10 లక్షల చొప్పున రెండు దేవాలయాలు కలిపి రూ. 20 లక్షలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను కమిటీలకు అందజేశారు. ఆలయాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని టిటిడి బోర్డు సభ్యులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు మంత్రి సిఫార్సు చేయగా ,మంత్రి ఆదేశాల మేరకు విద్యాసాగర్ రావు బోర్డు చైర్మన్ సుబ్బారెడ్డిని నిధులు మంజూరు చేయాలని గతంలో విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు టీటీడీ అధికారులు నిధులకు సంబంధించిన ప్రోసిడింగ్లతో వచ్చి ఆలయాల పరిశీలించారు .ఆయా ఆలయాల్లో చేపట్టాల్సిన నిర్మాణం పనులను గూర్చి ఆలయ కమిటీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిధులను మంజూరు చేసిన



టీటీడీకి, మంజూరు చేయించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఆలయ కమిటీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు ఇన్స్పెక్షన్ అధికారి డా.ఎం రాంనందన్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మారంపల్లి బాబు, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ బోయపాటి గంగాధర్, మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, గౌడ్ సంఘం అధ్యక్షుడు రంగ శ్రీనివాస్ గౌడ్, ఎఎంసీ డైరెక్టర్ బత్తిని సత్యనారాయణ గౌడ్, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దేశం తలదించుకునేలా మణిపూర్ ఘటనఆదివాసీ గిరిజన మహిళలపై హత్యాచారాలు, హత్యలను ఖండించాలి

### -సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి




**ఎల్కతుర్తి జులై 21 (ప్రజామంటలు):** దేశం తలదించుకునేలా మణిపూర్ ఘటన జరుగడం బాధకరమని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. హనుమకొండ బాలసముద్రం లోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసుల గిరిజన దినోత్సవం సందర్భంగా మాలోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జిల్లా గిరిజన సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ.... మణిపూర్ లో ఆదివాసి గిరిజన మహిళలను అపహరించి నగ్నంగా ఊరేగించి సామూహికంగా అత్యాచారం చేయడం, వారి కుటుంబ సభ్యులను హత్య చేయడం దేశం సభ్య సమాజం తలదించుకునేలా జరిగిందన్నారు. ఈ ఘటనలో నేరం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. గత మే నెల 4న.తేదీన జరిగినట్టు వార్తల్లో, సోషల్ మీడియాలో వైరల్ అయిన సందర్భంగా ఘటన జరిగి చాలా రోజులు గడుస్తున్నా అక్కడున్న పోలీసు వ్యవస్థ, రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందన్నారు.గిరిజన ప్రజలపై దాడి సంఘటనలో ఎంతో మంది చనిపోయినా కూడా కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా నోరు మెదపకపోవడం విచార కరమైన విషయం అన్నారు. మణిపూర్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, కుకియా నాగ తెగలు దిక్కుతోచని స్థితిలో దినదిన ఘనంగా కాలం వెల్లదీ స్తున్నారని అన్నారు. హింసకు, అల్లర్లకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న దాదాపు 14 లక్షల మంది తమ పేరు నమోదు చేసుకొని పట్టాల కోసం ఆదివాసి గిరిజనులు. ఎదురుచూస్తున్నారని, కానీ కేవలం నాలుగు లక్షల మందికి పోడుభూముల పట్టాలు ఇస్తానని చెప్పిన హామీ విస్మరించారని అన్నారు. పోడు భూములలో సాగు చేసుకున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని, గిరిజనులకు, విద్యా వైద్యం, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రెండు పూటల భోజనం అందలేని స్థితి నేటికీ కొనసాగుతుందని, వైద్యం అందక అనేక మంది గిరిజనులు చనిపోతున్నారని అన్నారు. రాష్ట్ర విభజన హామీలలో ఒకటైన ములుగులో గిరిజన యూనివర్సిటీకి కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసి గిరిజన విద్యార్థులకు చేయూతనివ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మునగాల బిక్షపతి, లావుడియా రమాదేవి, కేతావత్ రాములు, భూక్య సరూప, లకావత్ లక్ష్మి, దేవరాజుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ నుండి తిరుగు ప్రయాణంలో కమ్మునూర్ బ్రిడ్జి పైన ఆగి గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్)



తరిగొప్పుల మండల కేంద్రం లోని రాజుపల్లి గ్రామానికి చెందిన తాటి పోచయ్య ఇల్లు గత మూడు రోజుల నుండి భారీగా వర్షాలు కురుస్తున్నందువల్ల ఇల్లు కూలిపోయింది. ప్రభుత్వం సహాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.




మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణను నిలువరించడంలో విఫలమైన ప్రధానమంత్రి నరేంద్ మోడీ ప్రభుత్వం కు వ్యతిరేఖంగా ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన. పాల్గొన్న జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, వంశీ, వెంకన్న, రాజు పవన్, మాయ రేఖ, నళిని.



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన జి. కిషన్ రెడ్డి ని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి

## మణిపూర్ లో ఆదివాసి మహిళలపై జరిగిన ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి



**జనగామ జులై 21 (ప్రజామంటలు):** మణిపూర్ రాష్ట్రంలోని గిరిజన తెగకు చెందిన గిరిజన ఆదివాసి ముగ్గురు మహిళలను మతోన్మాద దుండగులు నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మణిపూర్ ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని సిపిఎం ఆద్వర్యంలో నెహ్రూ పార్క్ వరకు ర్యాలీ. పాల్గొన్న సిపిఎం కార్యదర్శి మోకు కనక రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు అహల్య, సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ,జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, నాయకులు వెంకటాద్రి, వెంకటేష్, మహిళా నాయకురాలు ఎండి గౌసియా, ఎర్ర రజిత, నాజియా, ఎం. జయ, బి. భాగ్యలక్ష్మి, కస్తూరి, చిలుక గణేష్, కనకచారి, సునీత, రజియా బేగం.

## జేసీ దివాకర ను సన్మానించిన బీసీ సంఘం నేతలు



**జగిత్యాల జూలై 21 (ప్రజామంటలు):** జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఈ సందర్భంగా సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ.... ఉన్నతాధికారులకు స్వాగతం పలుకుతూ సన్మానించుకోవడం జరుగుతుందని ఈ విధంగా అధికారులతో సంఘ నాయకులకు మధ్య పరస్పర సహకారం లభిస్తుందని ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ అమానుషానికి ఎవరు బాధ్యులు..?

గత రెండు మాసాలుగా హింసాకాండ, అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో జరిగిన ఘటనలు ప్రభుత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు.జాతికి తీరని మచ్చను తెచ్చిపెట్టాయి. మణిపూర్‌లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్న విషయం మరోమారు రుజువు చేసింది. ఇకపోతే బుధవారం రాత్రి వెలుగు చూసిన ఒక వీడియోపై దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు రగిలాయి. రాజకీయ పార్టీలు, నేతలే కాకుండా సుప్రీంకోర్టు కూడా తీవ్రంగా స్పందించింది. ఈ ఘటన మాత్రమే బయటకు వచ్చిన నిజం. గత రెండు నెలలుగా జరిగిన హింసాకాండలో 140మంది మరణించినట్లు అధికారికంగా వెల్లడయ్యింది. అయితే ఈ అల్లర్లలో ఎంతమంది మరణించారో తెలియదు. ఇక నగ్న ఊరేగింపు వీడియో చూసిన తరవాత ప్రతి ఒక్కరూ బాధను, ఆగ్రహాన్ని కూడా వ్యక్తం చేశారు. అందులో ప్రధాని మోడీ కూడా ఉన్నారు. కానీ అధికారంలో ఉండికూడా మణిపూర్ హింసాకాండను అణచివేయడంలో అక్కడి బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతకాలం మౌనంగా ఉన్న మన ప్రధాని మోడీ పార్లమెంట్ ముందు ఆగ్రహం ప్రకటించడం పూర్తిగా నిర్లక్ష్య భావన తప్ప మరోటికాదు. ఇంతకాలం ఆయన మణిపూర్‌పై ఎందుకు స్పందించలేదు. ఎందుకు చర్యలకు ఆదేశించలేదన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలి. పార్లమెంటులో ఇంతకు మించిన చర్చించాల్సిన అంశం మరొకటి ఉండదు. నిజానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ సమావేశాల రోజే దీనిపై చర్చించి ఉంటే కొంతయినా మర్యాద దక్కేది. మాటలతో మభ్యపెట్టే బదులు..చర్యలు తీసుకుని ఉంటే ప్రజల్లో భరోసా పెరిగేది. ప్రజల మానప్రాణాలకు విలువ లేకుండా పోయిందనడానికి మణిపూర్ ఘటన చక్కని ఉదాహరణ. అలాగే అక్కడి ప్రభుత్వం అచేతనంగా ఉందని కూడా తేలింది. నిజానికి ఇద్దరు మహిళల నగ్న ఊరేగింపు వీడియో బయటకు రాకుంటే ఈ ఘటన ప్రపంచానికి తెలిసేది కాదు. కొంతమంది అల్లరి మూక కుకీ తెగకు చెందిన 20, 40 ఏళ్ల వయసులో వున ఇద్దరు మహిళలను బి ఫైనమ్ గ్రామ సమీపంలో నగ్నంగా రోడ్డుపై నడిపించుకుంటూ సమీపంలోని పొలాల వద్దకు తీసుకెళ్లడం ఆ వీడియోలో కనిపిస్తోంది. వారిలో కొంత మంది ఆ ఇద్దరి శరీర భాగాలు అసభ్యంగా తడుముతూ బలవంతంగా నెట్టు కుంటూ తీసుకెళుతున్న దృశ్యాలు సభ్యసమజాం తలదించుకునేలా చేసింది. మే 4న ఈ ఘటన జరగగా, మే 18న దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులే తమను ఆ దుండగులకు అప్పగిం చారని మణిపూర్ బాధిత మహిళల్లో ఒకరు మీడియాకు తెలిపినట్లు తెలుస్తోంది. మా గ్రామంపై దాడి చేసిన అల్లరి మూకతోనే పోలీసులు కూడా వున్నారని చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. మమ్మల్ని ఇంటికి సమీపం నుంచి తీసుకెళ్లిన పోలీసులు కొంత దూరం వెళ్లిన తర్వాత రోడ్డుపై ఆ అల్లరి మూక దగ్గర వదిలేసి వెళ్లిపోయారు. పోలీసులే మమ్మలి వారికి అప్పగించారని ఆ మహిళ చెప్పారు. తామిద్దరిలో చిన్నదైన మహిళపై పట్టపగలే దారుణంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని మరో మహిళ తెలిపింది. కాంగ్‌పోక్పి జిల్లాలోని తమ గ్రామంపై దాడి జరగడంతో తామందరం ఆశ్రయం కోసం సమీపం లోని అడవుల్లోకి పారిపోయామని చెప్పారు. పోలీసులు తమను పోలీసు స్టేషన్‌కుతీసుకువస్తుండగా, స్టేషన్ కురెండు కిలోమీటర్ల దూరంలో అల్లరి మూక అటకాయించి మమ్మల్ని లాక్కెళ్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తంగా అయిదుగురు ఆ గ్రూపులో వున్నారని చెప్పారు. యువ మహిళ తండ్రి, సోదరుడినికూడా ఈ మూక చంపేసినట్లు ఆమె తెలిపారు. ఆ గ్రూపులో కొద్దిమందిని గుర్తు పట్టగలనని బాధిత మహిళ తెలిపారు. వారిలో ఒకరు తన సోదరుడి స్నేహితుడిగా తెలుసునని చెప్పారు. తమని ఇలా నడిపించుకుంటూ తీసుకెళ్లిన ఘటనకు సంబంధించి వీడియో వుందన్న విషయం కూడా తమకు తెలియదని బాధిత మహిళ తెలిపారు. తాజాగా ఈ వీడియో వైరల్ అవడంతో దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు రగులుతున్నాయి. ఇంత జరిగినా పోలీసులు ఏం చేస్తున్నారన్నదే ప్రశ్న. అలాగే అక్కడి ప్రభుత్వం ఏం చేస్తోంది. చిన్న రాష్ట్రం అయిన మణిపూర్‌లో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం దారుణం. ఘటనపై గురువారం దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు తలెత్తిన నేపథ్యంలో తక్షణమే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఘటన జరిగిన రెండు మాసాల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇద్దరిని అరెస్టు చేశారు. మిగిలిన వారిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. మణిపూర్‌లో వైరల్ వీడియోపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్



## జ్ఞానేంద్రియాలు ఎన్ని..?


అనగనగా ఒక గ్రామం.ఆ గ్రామంలో ఇద్దరు దంపతులు ఉండేవారు. ఆ దంపతులకు ఒక కుమారుడు పుట్టాడు. కుమారుడి పేరు రక్షిత్ 5వ తరగతి కోసం రక్షిత్ పాఠశాలకు చెరడానికి వెళ్ళాడు. ఆ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు రక్షిత్కు ఒక ప్రశ్న వేశారు. మనకు ఎన్ని జ్ఞానేంద్రియాలు ఉంటాయి? అవి ఏవి.మనకు 5 జ్ఞానేంద్రియాలు ఉన్నాయి సార్. అవి కళ్ళు, ముక్కు,చెవులు, నాలుక,మరియు చర్మం. ఉపాధ్యాయులు మొత్తం రక్షిత్ చెప్పిన ప్రశ్నకు జవాబు సరైనది. శభాష్ రక్షిత్ అన్నారు. రక్షిత్కు పాఠశాలలో సీటు దక్కింది.కొద్ది రోజుల తరువాత రక్షిత్ సంగ్రహణ మూల్యాకం -1 పరీక్షలు రాయడం జరిగింది. సంగ్రహణ మూల్యాంకలో రక్షిత్ మొదటి స్థానంలో నిలిచాడు. రక్షిత్కు కరతాళ ధ్వనులతో ఉపాధ్యాయులు,పిల్లలు శుభాకాంక్షలు తెలియజేశారు.

రక్షిత్ పాఠశాల వదిలిన వెంటనే ఇంటికి వెళ్తుండగా దారిలో ఒక వృద్ధుడు ఆకలితో భాద పడుతున్నాడు.రక్షిత్ తాతని గమనించి ప్రక్కనే ఉన్న దుకాణంలో భోజనాన్ని తీసుకొచ్చి తాతకి ఇచ్చాడు.తాత ఇలా అన్నాడు!"బాబు నీవు వేసే అడుగు రేపటి రోజున బంగారు బాటకు పునాదిగా నిలుస్తుంది"అని దీవించాడు.రక్షిత్ ఇంటికి వెళ్ళాడు..

-గిద్దలూరు సాయి కిషోర్,
రాయదుర్గం,
అనంతపురం జిల్లా.

## తెలంగాణ వైతాళిక కవినేత దాశరథి

### జూలై 22... దాశరథి కృష్ణమాచార్య జయంతి



తెలంగాణలో జన్మించిన గొప్ప వైతాళికులలో, మహాకవి దాశరథి అగ్ర శ్రేణికి చెందిన వారు. హైదరాబాద్ సంస్థాన విముక్తి మహోద్యమంలో దూకి, నిజాం నవాబు అలీఖాన్ ను ఎదిరించి, తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి, లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి. దాశరథిగా సుపరిచితులు అయిన %--% దాశరథి కృష్ణమాచారి 1925 జూలై 22 నాడు, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా, చినగూడూరు గ్రామంలో శ్రీమతి వేంకటమ్మ, శ్రీమాన్ వేంకటాచా ర్యులకు జన్మించారు. దాశరథి రంగాచారి దాశరథి ఆయన తమ్ముడు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరు సాహితీ అవార్డును స్థాపించి, ఆయన జన్మదినం రోజున ఒక గొప్ప పండ్లకు, కవి, రచయితకు ఈ అవార్డు, లక్ష రూపాయల నగదుతో సత్కరిస్తుంది. ఈ సంవత్సరం సంస్కృత పండితుడు ఆయాచితం నటేశ్వర శర్మకు ఈ గౌరవం దక్కింది.

చినగూడూరులో నాల్గవ తరగతినీ, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్ లో మెట్రిక్యులేషన్ నూ పూర్తి చేశారు. ఖమ్మంలో చదువు కుంటున్నప్పుడే మీర్జాగాలిబ్ శృంగారాత్మక సాహిత్యాన్ని, ఇక్బాల్ విప్లవ గీతాలను అధ్యయనం చేశారు. మరోవైపు ఉపనిషత్తుల సారాన్ని ఎదనిండా నింపు కున్నారు దాశరథి . "నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనొ అందాక ఈ భూగోళమ్మున అగ్గి పెట్టెదను" అంటూ విప్లవ చైతన్య మూర్తియై ప్రజ్వరిల్లినారు. ప్రజల బాధలకు,కారణ భూతులైన భూస్వాముల ఆటకట్టించాలనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసిపోయారు.

కార్యకర్తగా, కావ్యకర్తగా ఉద్యమించారు. కోయగూడేలలో తిరిగి వాళ్లను సమైక్య పరచారు. లంబాడీలను, హరిజనులను, రైతులను, కూలీలను, వర్తకులను మేల్కొలిపి, వాళ్లను స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా చేశారు. పుంఖానుపుంఖంగా కవితలు రచించి, పీడిత ప్రజల, భావాలకు ప్రతినిధిగా తన కలాన్ని ఝళిపించారు. తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణ కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో పాల్గొని, కావ్యగానం చేసేవారు దాశరథి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సభ 1944 లో ఓరుగల్లు కోటలో ఏర్పాటైంది. రజాకార్లు సభపై %--% వేసిన పచ్చని పందిళ్లను తగులబెట్టారు. అప్పుడు దాశరథి నిర్భయంగా- " జ్వాలలో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపి తీరుతాం " అంటూ గళం విప్పి

'ఓ పరాధీన మానవా!

ఓపరాని దాస్యము విదల్చ లేని శాంతమ్ము మాని, తలుపులను ముష్టి బంధాన కలచివైచి, చొచ్చుకొని పొమ్ము స్వాతంత్ర్య సురపురమ్ము" అంటూ ప్రబోధించారు. సభాధ్యక్షులైన సురవరం ప్రతాపరెడ్డి వెంటనే లేచి 'సింహగర్జన చేశావు నాయనా' అంటూ దాశరథిని మెచ్చుకొన్నారు. దేవులపల్లి రామానుజరావు దాశరథి మెడలో పుష్పహారం వేసి కౌగలించు కొన్నారు. తరువాత 'మంచిర్యాల'లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా కవి సమ్మేళనానికి, దాశరథి అధ్యక్షత వహించి ప్రజలను ప్రబోధించారు.

1945-46 ప్రాంతంలో దాశరథికి కమ్యూనిస్ట్ లతో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అప్పుడు దాశరథి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడానికీ, మహోద్యమాన్ని సాగిస్తున్న ' స్టేట్ కాంగ్రెసు' లో చేరినారు. స్వామీ రామానందతీర్థ నాయకత్వంలో, జమాలాపురం కేశవరావు, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలగు వారితో కలసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.

"ఇదేమాట ఇదేమాట పదేపదే అనేస్తాను" అంటూ, "నిజాం రాజు జన్మజన్మల బూజు" అంటూ,ఉద్యమ కవితావేశ మూర్తియై, దాశరథి సత్యాగ్రహానికి తలపడ్డారు. అప్పటి దాకా పొంచి ఉన్న పోలీసులు 'గార్ల ' గ్రామంలో, దాశరథిని అరెస్టు చేసి, నిజాం ప్రభుత్వం దాశరథికి 16 నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. కొన్ని నెలలు వరంగల్ జైల్లో ఉంచి, తరువాత దాశరథిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు పంపింది. నిజామాబాద్ జైల్లో దాశరథి ముఖం కడుక్కునే బొగ్గుతో జైలు గోడ మీద

ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు నాతెలంగాణ కోటి రత్నాల వీణ " అని రాస్తే జైలు అధికారులు తుడిచి వేయించారు. అపుడు అదే జైల్లో ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామి, మళ్లీ మళ్లీ గోడ మీద రాసేవారు. జైల్లో దాశరథి స్వామి రామానంద తీర్థను దర్శించు కొన్నారు. స్వామీజీ దాశరథి సాహసాన్ని ప్రశంసించినారు .

"నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" "నా తెలంగాణ కోటి అందాల జాణ" "నా తెలంగాణ సీమ సౌందర్య సీమ"- "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అంటూ తెలంగాణ తల్లిని వేనోళ్లా ప్రశంసించిన తెలంగాణ ముద్దు బిడ్డ దాశరథి. "తెలంగాణలోని కోటి ధీరుల గళధ్వనినె గాక ఇలా గోళ మందుండెడి ఎల్లరి శబ్దాన్ని నేను నా పేరు ప్రజాకోటి నా ఊరు ప్రజావాటి" అని చాట గలగిన ప్రపంచ ప్రజాకవి దాశరథి.

"అగ్నిధార" మొదలు ' నేత్రపర్వం ' దాకా ముప్పైకి పైగా, గ్రంథాలు రచించారు దాశరథి. 200 కు పైగా చలన చిత్రగీతాలు రాశారు. దాశరథిని గూర్చి అనేక విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన రచనలు అనేక భాషలలోనికి అనువాదిత మైనాయి. తెలుగులో గజల్ రుబాయిా ప్రక్రియలను, ప్రప్రథమంగా ప్రవేశ.పెట్టిన ప్రయోక్త దాశరథి మహాకవే.'జాతీయోద్యమ రథసారథిగా' భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామ్రపత్ర సన్మానాన్నీ, అప్పటి ఉప రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ చేతుల మీదుగా సన్మానాన్ని అందు కొన్నారు దాశరథి. 'కళాప్రపూర్ణ', 'డి.లిట్' వంటి గౌరవ పట్టాలతో వివిధ విశ్వ విద్యాలయాలు దాశరథిని సన్మానించాయి. అమెరికా తెలుగు వాళ్లు ' ఆంధ్ర కవితా సారథి' గా సన్మానించారు.

ఒంగోలు ' గండపెండేరం ' తొడిగి సన్మానించింది. వరంగల్లు దాశరథికి స్వర్ణోత్సవం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977 లో ఆస్థానకవిగా నియమించి సన్మానించింది. అనేక దేశాలలో పర్యటించి , దాశరథి తెలుగు భాషా సాహిత్య సంస్కృతులను గూర్చి ప్రసంగించారు.

దాశరథి అనారోగ్యానికి గురై 1987 నవంబరు 5 వ తేదీ ఈ లోకా న్ని వదిలి వెళ్లారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494


## అమరసేనుడి నిర్ణయం...



అవంతి రాజ్యాన్ని పరిపాలించే అమరసేనుడికి వజ్రసేనుడు, స్వర్ణసేనుడు అనే కొడుకులున్నారు. వారు కవలలు. తెలివిలో, జ్ఞానంలో, శక్తిలో సమానంగా అనిపించేవారు. రాజుకు తన తరువాత వారిద్దరిలో ఎవరికి పట్టాభిషేకం చేయాలన్న సమస్య వచ్చింది. ఇలా ఉండగా అమరసేనుడికి జబ్బు చేసింది. రాజవైద్యుడు ఆయనను పరీక్షించి, "ఇది విచిత్రమైన జబ్బు. దీనికి అంతర్ముఖి మొక్క ఆకు కావాలి. ఆ ఆకు అంత సులభంగా దొరకదు. ఇక్కడ నుండి తూర్పుగా వెళితే శుక్ర పుర రాజ్యం వస్తుంది. అది దాటేకా వచ్చే అడవి మధ్యలో ఉండే సిద్ధుడికి మాత్రమే అంతర్ముఖి ఆకు గురించి తెలుసు'' అన్నాడు. రాకుమారులు ఇద్దరూ ఆకు తేవడానికి బయలుదేరారు. త్వరలోనే సిద్ధున్ని కలుసుకున్నారు. ఆయన వారు వచ్చిన కారణం తెలుసుకొని "ఇక్కడ నుంచి ఉత్తర దిశగా వెళ్లి నాలుగు రాజ్యాలను దాటితే ఓ పెద్ద కొండ వస్తుంది. ఆ కొండమీద అక్కడక్కడ పెద్దపెద్ద నల్ల రాళ్లు ఉంటాయి. ఆ నల్లరాళ్ళ వెనుక అంతర్ముఖి మొక్క ఉంటుంది. ఆ మొక్క ఆకులపై శంఖాకారంలో మచ్చలు ఉంటాయి. ఆ విధంగా దాన్ని గుర్తించవచ్చు. అయితే ఆ మొక్క చుట్టూ సర్పాలు ఉంటాయి. జాగ్రత్తగా వ్యవహరించాలి. నేను ఒక మంత్రం చెబుతాను. ఆ మంత్రాన్ని ఉచ్చరిస్తూ త్రికరణ శుద్ధిగా మీ తండ్రి క్షేమాన్ని కోరుకుంటే విష సర్పాల బాధ ఉండదు "అన్నాడు. అన్నదమ్ములిద్దరూ సిద్ధుడికి పాదాభివందనం చేసి మంత్రం చెప్పమన్నారు. అప్పుడు సిద్ధుడు వారితో "నాయనలారా! నాకు చివరి క్షణాలు వచ్చాయి. రేపు పౌర్ణమి. ఈ రోజుతో ప్రారంభించి వరుసగా నాలుగు రోజులు నాతోపాటు పూజలు చేసి, నేను ఇచ్చిన వజ్రపుటుంగరం ధరించిన వాడికి ఎదురు ఉండదు. మీ వంటి రాకుమారులకు అది ఇస్తే బాగుంటుందని నాకు తోచింది. అయితే సర్ప బాధలు తొలగించే మంత్రాన్ని మీలో ఒకరికి మాత్రమే చెప్పగలను" అన్నాడు.

స్వర్ణసేనుడు తాను అంతర్ముఖి కోసం వెళ్తానన్నాడు.మంత్రం తెలుసుకున్నాడు. వజ్రసేనుడు సిద్ధుని వద్ద ఉండిపోయాడు. నాలుగు రోజులు పూజలు అయ్యాక సిద్ధుడు వజ్రసేనుడికి ఉంగరాన్ని ఇచ్చి "దీన్ని ధరించి ఉండగా నిన్ను ఎవరూ చంపలేరు. ఇది ధరించి యుద్ధానికి వెళ్లావంటే శత్రు రాజుకు మరణం తథ్యం.

ఈ ఉంగరాన్ని చేతిలోంచి జారిపడనివ్వకు. దీని శక్తి నశిస్తుంది" అని చెప్పాడు. వజ్రసేనుడు రాజ్యానికి తిరిగి వెళ్లి తండ్రితో జరిగింది చెప్పి "స్వర్ణసేనుడు అన్ని విధాల సమర్థుడు. అంతర్ముఖి ఆకును తాను ఒక్కడూ సాధించుకొని రాగలడని నా నమ్మకం. అందుకే మన రాజ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఈ ఉంగరాన్ని తీసుకువచ్చాను" అన్నాడు. తండ్రి అమరసేనుడు కూడా ఎంతో సంతోషించి "నీవు చాలా తెలివైన పని చేశావు. ఈరోజు కాకపోతే రేపైనా నేను పోవాల్సిన వాడిని. నా క్షేమము కంటే దేశ క్షేమమే ముఖ్యం. చాలా కాలంగా పక్కలో బల్లెంగా ఉంటున్న మన పొరుగు దేశపు రాజు పై యుద్ధం ప్రకటించి హతమారు స్తాను. నాకు స్వస్థత చేకూరనీ చుట్టూ రాజ్యాలను ఆక్రమిస్తాను" అన్నాడు. కొద్ది రోజుల్లో స్వర్ణసేనుడు అంతర్ముఖి ఆకుతో తిరిగి వచ్చాడు. వైద్యుడు రాజుకు వైద్యం చేసి నాలుగు రోజుల్లో ఆయనను ఎప్పటి మనిషిని చేశాడు. అప్పుడు రాజు తన కుమారులిద్దరినీ పిలిచి " మీలో ఒకరికి రాజ్యాభిషేకం చేయాలనుకుంటున్నాను. మీ అభిప్రాయం ఏమిటి?"అని అడిగాడు.



తండ్రి చెప్పిన దానికి తాము కట్టుబడి ఉంటామని కొడుకులు మాటిచ్చారు. అప్పుడు అమరసేనుడు, స్వర్ణసేనుడిని రాజుగా ప్రకటించి, వజ్రసేనుడి వద్ద ఉన్న ఉంగరాన్ని రాజు కాబోతున్న స్వర్ణసేనుడికి ఇవ్వవలసిందిగా ఆజ్ఞాపించాడు.

వజ్రసేనుడు మారు మాట్లాడకుండా తాను తెచ్చిన వజ్రపు టుంగరాన్ని స్వర్ణసేనుడికి ఇచ్చాడు. అమరసేనుడు తన రాజ్య కాంక్షను వివరించాడు.స్వర్ణసేనుడు ఉంగరాన్ని అరచేతిలో ఉంచుకొని పరీక్షగా చూస్తూ "ఇది నా స్వశక్తితో సంపాదించలేదు.ఈ ఉంగరాన్ని మన వద్ద ఉండనిస్తే అన్నదమ్ముల మధ్యనే వైరం ఏర్పడవచ్చు.వజ్రసేనుడు తోడు ఉండగా నాకు ఉంగరం ఎందుకు?" అంటూ నేల మీదకు జారవిడిచాడు.

రాజారామ్ మాస్టారు పిల్లలకు కథను ఇంతవరకే చెప్పి "అమరసేనుడు స్వార్థపరుడని నాకు తోస్తున్నది. రాజ్యక్షేమాన్ని మాత్రమే కోరి వజ్రసేనుడు ఉంగరాన్ని తెచ్చాడనటానికి చాలా ఋజువులున్నాయి. అతడు తండ్రికి జరిగిందంతా యధాతథంగా చెప్పేశాడు. ఆకును తేవడం ద్వారా తండ్రి మెప్పు పొందే అవకాశం స్వర్ణసేనుడికిచ్చాడు. శక్తివంతమైన ఉంగరాన్ని తండ్రి మాటను జవదాటకుండా స్వర్ణసేనుడికి అప్పగించాడు. అయినా వజ్రసేనుడిని కాదని తన జబ్బు తగ్గే ఆకు తెచ్చాడని అమరసేనుడు స్వర్ణసేనుడికి రాజ్యం అప్పగించాడు.

స్వర్ణసేనుడు వజ్రసేనుడిచ్చిన ఉంగరాన్ని తీసుకొని కిందకు జారవిడిచి ఆ ఉంగరం ప్రభావం పోగొట్టేశాడు. ఈ విధంగా ఎందుకు చేశాడు? మీరెవరైనా సమాధానం చెప్పగలరా?'' అని విద్యార్థులను అడిగాడు.విద్యార్థులు ఆలోచనలో పడ్డారు.పవన్ అనే విద్యార్థి లేచి, "స్వర్ణసేనుడు రాజు ప్రాణాలు రక్షించడానికి బయలుదేరాడు. ఏ పని మీద బయలుదేరాడో ఆ పని మీదే దృష్టి పెట్టుకున్నాడు. అతడికి యుద్ధాలు అంటే ఇష్టం లేదు. ఆ ఉంగరం అప్పటికే ఆయన తండ్రి అమరసేనుడిలో రాజ్య విస్తరణ కాంక్షను, యుద్ధ కాంక్షను రేపింది. రాజు కర్తవ్యం శత్రు దేశాలను ఓడించడం కాదు. తన వద్ద ఉంగరం ఉంచుకుంటే సర్వశక్తివంతుడవుతాడు.

అయినా అతడు ఉంగరం తన వద్ద ఉంచుకోలేదు. అందుకు రెండు కారణాలు ఉన్నాయి. అది తాను స్వశక్తితో సాధించుకోలేదని గుర్తించడం. రెండు ఉంగరములోని అద్భుత శక్తిని మించి ఉంగరం లేని వజ్రసేనుడి శక్తిని ఎక్కువగా నమ్మబట్టే స్వర్ణసేనుడు తాను కూడా ఉంగరం లేకుండా చేసుకున్నాడు. కాబట్టి అమరసేనుడి ఉద్దేశం ఏదైనా స్వర్ణసేనుడు అన్ని విధాల ఆ రాజ్యానికి రాజయ్యే అర్హతలు కల్గినవాడు."అని సమాధానం ఇచ్చాడు. పిల్లల చప్పట్లతో తొమ్మిదవ తరగతి గది మార్మోగింది.

డి.కె.చదువుల బాబు
పొద్దుటూరు, 9440703716

## గద్ద సాయికుమార్ పుట్టినరోజు వర్ధన్ ఆశ్రమంలో అన్నదానం



**జనగామ జూలై 21 (ప్రజామంటలు):**
దళిత రత్న, మాల మహానాడు యూత్ ప్రెసిడెంట్ గద్ద సాయికుమార్ పుట్టిన రోజు సందర్భంగా వర్ధన్ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అద్వర్యంలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మేకల మహేష్, మురళి, విజయ్, మార్క ప్రశాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.... ఇలా చిన్నారులతో పుట్టినరోజు వేడుక చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జోగు భాస్కర్, సాయి, రంజిత్, జోగు ఉదయ్, నలిన్, నాని, మను, ప్రశాంత్ పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో ఘనంగా కుంకుమార్చనలు



**జగిత్యాల జూలై 21 (ప్రజామంటలు):**
జిల్లా కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో వాసవి మహిళా సంఘ సభ్యులచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు కొనసాగించారు. అనంతరం మంగళహారతులచే అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వైదిక క్రతువులను ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మ, శ్రీధర వెంకటరమణ నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయమంతా మారుమ్రోగింది. కార్యక్రమానంతరం వివిధ రకాలైన అధిక వాయనములను అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.


## బిజెపి జాతీయ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై ఢిల్లీలో చర్చ వేదిక




**ఢిల్లీ జూలై 21 (ప్రజామంటలు):**
ఢిల్లీ లో జరుగుతున్న జాతీయ మహిళా మోర్చా సమావేశానికి హాజరు అయిన బీజేపి తెలంగాణ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి, ఇతర 5 దక్షిణ రాష్ట్రాల మోర్చా అధ్యక్షురాళ్ళు, ఆఫీస్ బేరర్లు, జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, శాసన సభ్యురాలు వనతి శ్రీనివాసన్ దక్షిణ రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని ఆ ఎన్నికల సందర్భంగా కార్యాచరణ గురించి చర్చ జరిగినట్టు గీతా మూర్తి పేర్కొన్నారు. మహిళా సమస్యల నివారణ కు ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, వచ్చే 5, 6 మాసాల్లో పెద్ద ఎత్తున మహిళా ఉద్యమాలు చేయాలని సభ నిర్ణయించింది అని గీతా మూర్తి చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో బీజేపి జాతీయ సంస్థాగత కార్యదర్శి బీ.ఎల్. సంతోష్ జి, తెలంగాణ మహిళా మోర్చా ఇంచార్జి నళిని, మొదలగు వారు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా చింత సుధీర్

**జగిత్యాల జూలై 21 (ప్రజామంటలు):**
జనసేన పార్టీ విస్తరనపై దృష్టి సారించింది. జగిత్యాల పట్టణ కమిటీల ఏర్పాటుపై నియోజకవర్గ ఇంఛార్జి బెక్కాం జనార్ధన్ దృష్టి సారించారు. అందులో బాగంగా జగిత్యాల పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడిగా చింత సుధీర్ నియమించారు. అలాగే పట్టణ వైస్ ప్రెసిడెంట్ గా ఠాకుర్ కిరణ్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా గట్ల శ్రీకర్ ను బెక్కం జనార్ధన్ నియమించారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్ష, కార్యదర్శులకు జనార్ధన్ పలు సలహాలు సూచనలు ఇచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి బలంగ తీసుకెళ్లాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పట్టణ పరిధిలో సమస్యలపై దృష్టి పెట్టాలని ఎప్పటికప్పుడు పోరాడుదామని అన్నారు. త్వరలో వార్డు కమిటీల నియామకన్ని చేపడదమని బేక్కం జనార్దన్ పేర్కొన్నారు. తమ నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.



# అర్చక సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలి - గంగు ఉపేంద్ర శర్మ



**హుజురాబాద్ జూలై 21 (ప్రజామంటలు):**
అర్చకుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర అర్చక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు కేటాయించారని అన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 6420 దేవాలయాల్లో పని చేసే అర్చకులకు నెలకు పదివేల రూపాయల భృతి ఇవ్వడం మూధవాహమని అన్నారు. 235 కోట్లతో బ్రాహ్మణులకు నిధులు ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. 10 ఎకరాలలో కోట్లాది రూపాయల ఖర్చుతో బ్రాహ్మణ సంక్షేమ భవనాన్ని నిర్మించి ఇచ్చారని అన్నారు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రభుత్వం ద్వారా అందుతున్నాయని మరిన్ని పథకాలు బ్రాహ్మణులకు అందాలని అన్నారు రాష్ట్రంలో 16 లక్షల మంది బ్రాహ్మణులు ఉన్నారని వారికి ప్రయోజనం కలిగించే అనేక పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అందించి బ్రాహ్మణ పక్షపాతిగా నిలిచారని అన్నారు బ్రాహ్మణ శంఖారావం ఈనెల 23న హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ శంఖారావానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ శ్రీధర్ బాబు ఎమ్మెల్సీలు పాడి కౌశిక్ రెడ్డి పివి వాణిలత మాజీ ఎమ్మెల్సీ దేవి ప్రసాద్ రామచంద్రరావు పీవీ కుమారుడు పివి ప్రభాకర్ రావు లు హాజరవుతారని అధిక సంఖ్యలో బ్రాహ్మణులు హాజరై శంఖరావని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు విశ్వదాసు గోపాలరావు ధూప దీప నైవేద్య పథకం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, చెరుకుపల్లి రాహుల్ ఆచార్య, డింగరి రవికుమార్ నందకిషోర్ ఆచార్యులు పందిళ్ళ భాస్కర్ శర్మ, పరాంకుశం సనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహం లో దోమల పిచికారి పరిశీలన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్

**గొల్లపల్లి జూలై 21 (ప్రజామంటలు):**
ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రదేశాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ, కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో, మహాత్మాజ్యోతిబా పూలే వసతి గృహాల్లో జిల్లా మలేరియా నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించగా జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వర్షాలు పుష్కలంగా కురుస్తున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నరు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ మలేరియా వ్యాపించకుండా సత్వర నివారణ చర్యలు నిర్వహించాలన్నారు. మలేరియా వ్యాధిని నియంత్రణకు దోమల మందులు పిచికారి చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా వైద్యాధికారి హెచ్చరించారు . వైద్యరోగ్యశాఖ అధికారి మలేరియా నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు. కాగా



గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ తనిఖీ చేశారు.
సందర్భంగా రోగుల రికార్డులను, ఆసుపత్రి రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. వైద్యరోగ్య శాఖ అధికారికి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాధికారాణి, ఏఎంఒ సత్యనారాయణ, సబ్ యూనిట్ శ్రీధర్, హెల్త్ సూపర్వైజర్ నరేందర్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యంతో రైతన్న కంట కన్నీరు

మిడ్జిల్ :మహబూబ్‌నగర్ జిల్లాలో పలు చోట్ల వర్షం కురిసింది. హన్వాడ, కోయిలకొండ, చిన్నచింతకుంట, మిడ్జిల్ మండ లాల్లో వరి పంటలకు స్వల్పనష్టం వాటిల్లింది. గాలీ వానకు పంటలు నేలవాలాయి. హన్వాడలో సుమా రు 4 సెంటిమీటర్లు, కొయిలకొండలో 10 మిల్లీ మీ టర్ల వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపా రు. హన్వాడ మం డలంలో వరకు విద్యుత్ సరఫరా ని లిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. కోయిల కొండలో డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడంతో వర్షం నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు అవస్థలు పడ్డారు. డ్రైనే జీలు పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టకపో వడంతో వర్షపు నీటి ఉధృతి పెరిగి మురుగు నీరు ఇళ్లలోకి చేరుకు న్నది. మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో నర్సింహకు చెందిన ఇల్లు కూలింది. పొట్ట దశలోని వరి అక్కడక్కడా రాలింది. చిన్న చింతకుంట మండలంలో సుమారు 50 ఎకరాలలో వరి పంటకు నష్టం వాటి ల్లింది. అకాల వర్షాలు అన్నదాతను అ తలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే తడిసిన ధా న్యాన్ని ఆరబెడుతుండగా అవి ఆరేలోపే మళ్లీ వర్షం పడుతున్నది. తెల్లవారు జామున కురి సిన వర్షానికి ధాన్యం తడవగా ఆరబెట్టే లోపే జామున భారీ వర్షం కురిసింది. దీంతో రైతులు కోలుకోలేకపోతున్నారు. వనపర్తి జి ల్లా వ్యాప్తంగా ఈ యాసంగిలో ఇప్పటికే మూడు సార్లు వర్షం కురిసింది. ఎంతో కష్టపడి పంట కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తరువాత ధా న్యం కళ్ల ముందే తడిసి ముద్దవుతుండడంతో రైతు లు కన్నీరు మున్నీరవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 246 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ నుండగా, ఇప్పటి వరకు 181 మాత్రమే కొను గోలు కేంద్రాలు ప్రారంభించారు. దీంతో కొన్ని మండలా ల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక కొనుగో లు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం



తడుస్తున్నద ని రైతులు వాపోతున్నారు. తెల్లవారు జామున జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా ఆత్మకూర్ లో 47.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అ యింది. ఈ వర్షానికి ఆత్మకూర్, పెద్దమం దడి, ఘ ణపూర్, కొత్తకోట, రేవల్లి మండలాల్లో కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తడిసింది. ఘణపూర్‌లో కొనుగోలు కేంద్రాలకు తీసుకువ చ్చిన వరి తడిసి మొలకలు మొలకెత్తాయి. జిల్లాలో మోస్తరు వర్షం కురిసింది. తెల్లవారుజామున దాదాపు గంట పాటు కురిసిన వర్షానికి జిల్లా సగటు వర్షపా తం 17.4 మిల్లీ మీటర్లు న మోదు కాగా అత్యధికంగా ఊర్కొండ మండలంలో 61.2 మిల్లీ మీటర్లు వర్షం కురిసింది. అలాగే కొల్లాపూ ర్‌లో 54.4, బల్మూరులో 48.2, పెం ట్లవెల్లిలో 29.2, చారకొండ లో 15.6, అచ్చంపేటలో 14.8, కల్వకుర్తిలో 13.4, వంగూ రులో 12.6, బిజినేపల్లిలో 11.6, నాగర్‌కర్నూల్‌లో 10.2 మిల్లీ మీ టర్ల వర్షం కురిసింది. మిగతా మండ లాల్లో పది మిల్లీ మీటర్ల లోపు వర్షపాతం నమోదైంది.వారం రోజులలో జిల్లాలో కురుసున్న వర్షాలతో చేతి కొచ్చిన వరి చేలు నేలవాలడంతో పాటు కోసి నూర్పిడి చేసినధాన్యం కల్లాల్లో, వ్యవసాయ మార్కెట్‌లో తడిసి ముద్దవుతు న్నాయి.

# ఉపాధి కూలీలకు వసతులు కరువు

చెన్నూర్ : గ్రామాల్లో వలసల నివారణతో పాటు ప్రతీకూలీకి పని కల్పించాలన్న లక్ష్యంతో కేంద్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా ఏటా ఒక్కో గ్రామంలో రూ.లక్షల్లో చెల్లింపులు జరుగుతున్నా ఉపాధి కూలీలకు పనుల ప్రదేశంలో వసతులు లేకపోవడంతో పాటు భద్రత కరువైంది. ఈవిషయంలో అధికారులు సైతం చేతులెత్తేయ దంతో అవస్థలు తప్పడం లేదు. మండలంలో 9, 369జాబ్ కార్డులు ఉన్నాయి. 20,647 మంది కూలీలు ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది కూలీల సంఖ్య కూడా తగ్గిందని అధికారులు చెబుతున్నారు. వేసవిలో గ్రామాల్లో పనులు ఏమి లేకపో వడం చేత ఉ పాధిహామీ పనులకు భారీగా వెళ్తుంటారు. ఒక్కో కూలీకి 272 రూపాల చొప్పున ప్రభుత్వం అందిస్తుంది. గతంలో కూలీలకు అన్ని వసతులను కలుపుకోని డబ్బులు తమ ఖాతాలో జమ చేసేది. ఇప్పుడు కేవలం పనికి మాత్రమే డబ్బులను ఇస్తుంది. పని ప్రదేశాల్లో కూలీలకు కల్పించే వసతులు కరువయ్యాయి. పని ప్రదేశాల్లో అందుబాటులో మెడికల్ కిట్లు, నీటి సౌకర్యం, టెంటు సౌకర్యలు లేకుండా పోయాయి. పని చేసిన కూలీల నీడలో సేద తీర్చుకోవాలంటే టెంట్లు లేక చెట్ల కిందనే సేద తీర్చుకుంటున్నారు. వేసవిలో నీటిని కూడా అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో కూలీలు అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో పని ప్రదేశాల్లో కూలీలకు ఏ దైనా గాయాలు తగిలితే ప్రథమ చికిత్స చేయడానికి మెడికల్ కిట్లు లేకుండాపోవడం గమనార్హం. పని ప్రదేశా ల్లో గాయపడిన వారికి ప్రభుత్వమే ఖర్చులను భరిస్తుంది. కొంతమందికి సరైన అవగాహన లేక గాయపడిన వారు బయట ఆసుపత్రిలో చూపించుకొని వదిలేస్తున్నారు.



పని ప్రదేశాల్లో కూలీలు సరైన కొలతలతో తవ్వితేనే పూర్తి డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. కాగా కొలతలతో తవ్వినప్పటికీ పూర్తి డబ్బులు రావడం లేదని కూలీలు అరోపిస్తున్నారు. ఏమి లేక కొంతమంది కూలీలు ఫారెస్ట్ లోని పనులకు, మిర్చి ఎరడానికి ఇతర పను లకు వెళ్తున్నారు. గతంలో కంటే ఈ ఏడాది కూలీలు కూడా ఉ పాధి పనులకు మొగ్గు చూపడం లేదు. పని ప్రదేశాల్లో గతంలో కంటే కూలీల సంఖ్య కూడా తగ్గింది. కాగా మండలంలో 30 గ్రామ పంచాయ తీలకు గాను 14 మంది ఫిల్డ్ అసిస్టెంట్ మాత్రం ఉన్నారు. వారికి రెండు, మూడు పంచాయతీ కేటాయిం చడంతో పర్యవేక్షణ కష్టంగా మారిందని చెబుతున్నారు.పనిభారం అవుతుందని వాపోతున్నారు.

## మణిపూర్లో మహిళలపై జరిగిన ఘటన దుర్మార్గపు చర్య నిందితులను కఠినంగా శిక్షించాలి - ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ డిమాండ్

**కోరుట్ల టౌన్ జులై 21 (ప్రజామంటలు):**
సభ్యసమాజం తలదించుకునేలా జరిగిన మణిపూర్ అల్లర్ల ఘటనలో ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించేడమే కాకుండా అత్యాచారం చేసి అందులో ఇద్దరిని హత్య చేయడం దుర్మార్గపు చర్య అని నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోరుట్ల లోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ.... రాజకీయ లబ్ధులకై మత విద్వేషాలు రెచ్చగొట్టే ఇలాంటి ప్రక్రియలో అమాయాక గిరిజన మహిళలు బలైనారని మే 4 న జరిగిన ఈసంఘటన ఇన్ని రోజులుగా బయట ప్రపంచానికి తెలియకుండా వ్యవరించారంటే దేశంలో ఏం జరుగుతుందో అనే సందేహంలో ప్రజలు నిర్ఘాంతపోయారన్నారు. అక్కడ ఇరువర్గాల మధ్య జరుగుతున్న అరాచకపు అల్లర్లలో ఇంక ఎంతమంది చనిపోయరో బయటికి రావాల్సివుందని ఇకనైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని పేట భాస్కర్ కోరారు.



## జనగామలో శ్రీ సంపూర్ణ కృష్ణ యజుర్వేద పారాయణం



**జనగామ జూలై 21 (ప్రజామంటలు):**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో అధిక శ్రావణ పురుషోత్తమ మాస సందర్భము పురస్కరించుకొని "శ్రీ సంపూర్ణ కృష్ణ యజుర్వేద పారాయణం" గత రెండు రోజుల నుండి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం కలశ స్థాపన రుద్ర చండీ హెూమములు మధ్యాహ్నాము మహా పూర్ణాహుతి తదుపరి అన్నదాన ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని దేవాలయం ప్రధాన అర్చకులు యల్లంభట్ల ప్రసాద్ శర్మ తెలిపారు. వేద పారాయణంలో యల్లంబట్ల రాఘవ శర్మ, రేవూరి సాయి విశ్వేశ్వర శర్మ, వెల్ది రాకేష్ శర్మ, కొడకండ్ల రోహిత్ శర్మ తోపాటు పూజారులు అవ్వారు ప్రసాద్, త్రిపురనేని ఈశ్వర్, పాల్గొన్నఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## హలో మాదిగ, ఛలో జగిత్యాల విశ్వరూపం మహాసభ కరపత్రం ఆవిష్కరణ 27న జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక



**జగిత్యాల జులై 21 (ప్రజామంటలు):**
ఈ నెల 27 న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సు కరపత్రం ఆవిష్కరించడం జరిగిందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్ లో పట్టణ ఇంచార్జ్ బొల్లారపు దివాకర్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం గంగారాం మాట్లాడారు. వర్గీకరణ అంతిమ పోరాటంలో పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ, ఉపకులాలు ముందుకు రావాలని కోరారు. విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్మాణం చేపట్టి ఈ కార్యక్రమ రూపకల్పన జరిగిందన్నారు.ఈ మహాసభకు మందకృష్ణ మాదిగ రానున్నారని దూమాల గంగారాం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, 11వ వార్డు యూత్ అధ్యక్షులు మల్యాల అనిల్ 12వవార్డు యూత్ అధ్యక్షులు నితిన్, రవి, మల్లేష్, చంద్రయ్య, రాజ బాబు,రాజేష్, శివకృష్ణ,రవి, నిరజన్,రమేష్, భీమయ్య, రాజేష్, సాయి కృష్ణ, వినీత్, శ్రీరామ్, నితిన్, బన్నీ, రాహుల్, రిషి, నివాస్, విఘ్నేష్, కిషోర్, రమేష్, విష్ణు, చరణ్, బన్నీ, సురేందర్, రవికుమార్, లడ్డు, బబ్లూ, అభి రామ్, చరణ్, అజయ్, శివ, అరుణ్ లు ఉన్నారు.

## కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ గెలుపు ఖాయం

**సికింద్రాబాద్ జూలై 21 (ప్రజామంటలు):**



తెలంగాణలో రాబోవు ఎన్నికల్లో కేంద్ర మంత్రి, పార్టీ నూతన ప్రెసిడెంట్ జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, సీఎం కేసీఆర్ పై తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. కనీసం 50 గజాల స్థలాన్ని కొని ఇల్లు కట్టుకునే పరిస్థితి రాష్ట్రంలో సగటు జీవికి లేదన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే సామాన్యుడి కనీస అవసరాలైన కూడు, గుడ్డ, గూడు సాకారం అవుతాయన్నారు. కేంద్రంలో హిట్ అయిన మోదీ పాలన రాష్ట్రంలో కూడ కావాలన్న పట్టుదలతో ప్రజలు ఉన్నారని, ఎన్నికలు రావడమే ఆలస్యం బీజేపీకి ఓటు వేయడానికి రెడీగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రెసిడెంట్ గా శుక్రవారం పదవీబాధ్యతలు స్వీకరించిన జి. కిషన్ రెడ్డి కి పొట్లకాయల వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.



## గోదావరి తీర ప్రాంత ప్రజలు

# అప్రమత్తం కావాలి

**సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్ - రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి, జులై 21(ప్రజా మంటలు): గోదావరి నది తీరప్రాంత వాసుల కు ఎలాంటి అస్థి,ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. ధర్మపురి క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం మంత్రి కొప్పుల ఈశ్వర్ గోదావరి నది తీర ప్రాంతాల్లో పర్యటించారు గోదావరి నది ఉధృతిని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన గోదావరి నది ప్రవాహం పై అధికారులు ఎప్పటికప్పుడు తీరప్రాంత వాసులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.. గత 4 రోజుల నుండి రాష్ట్రం లో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ప్రజానీకానికి ఇబ్బందులు కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు గైకొన్న నేపథ్యంలో ఈ రోజు గోదావరి నది ఉధృతి పరిశీలించడం జరిగిందన్నారు. తీరప్రాంత వాసులు నది ప్రవాహానికి అనుగుణంగా అధికారుల సూచన మేరకు నడుచుకోవాలని కోరారు. భక్తులు, ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో నది ప్రవాహం పెరిగే అవకాశం ఉందని లోతట్టు ప్రాంతాలకు ఎవరు వెళ్లకూడదని ఆయన కొరారు. డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, జెడ్పీటీసీ అరుణ,మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, కమిషనర్ రమేశ్, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు..

# బిఆర్ఎస్‌లో చేరికలు



ధర్మపురి పట్టణంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎండపెల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన 70 మంది గ్రామస్తులు బి.అర్ ఎస్ పార్టీ లో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎస్ హెచ్ గార్డెన్స్ లో నియోజకవర్గ స్థాయి ఫీల్డ్ అసిస్టెంట్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు పనితీరు మార్చుకోవాలి




కెరమెరి, : విద్యుత్ శాఖాధికారులు తమ పనితీరును మార్చుకోవాలని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు విద్యుత్‌శా ఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మోతిరాం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతుండగా పలువురు సర్పం చ్‌లు, ఎంపీటీసీలు కలుగజేసుకుని మండలంలో విద్యుత్‌శాఖ అధికారుల పనితీరు సరిగ్గా లేదని చిన్న పాటి వర్షానికి కరెంటుపోయి రోజుల తరబడి రావడం లేదన్నారు. ఎన్నిమార్లు చెప్పినా తమ పని తీరు మార్చుకోవడం లేదన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఝరి, గోయగాం గ్రామాల్లో 11 కేవీ విద్యుత్ వైర్లు ఇళ్లపై వేలాడుతున్న లైన్‌లకు బదులుగా కొత్త లైన్ ఏర్పాటు చేయాలని కొన్నే ళ్లుగా పేర్కొంటున్నప్పటికీ నేటికి పని కావడం లేదన్నారు. రైతుబంధు డబ్బులు అర్హులైన వారికి అందజేసినట్లు ఏవో గోపికాంత్ తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ సోనియా మాట్లాడుతూ మండలంలోని అర్హులైన వారికి రెండో విడత గొర్రెల పంపిణీకి 75శాతం సబ్సిడీపై యూనిట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ ధ్రుపతాబాయి, వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాం, ఎంపీడీవో సత్యనారాయణగౌడ్, ఎంపీవో సుదర్శణ్, అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

లక్షెట్టిపేట: ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అన్నారు. లక్షెట్టిపేట మండలం ఉత్కూరు, చందారంలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీఎస్‌వో ప్రేంకుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2లక్ష28 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వరిధాన్యం విక్రయించిన ప్రతి రైతుకు తప్పనిసరిగా రశీదు అందించాలని సూచించారు. ధాన్యం నిల్వ చేసేందుకు తరలించేందుకు గన్నీ సంచులను అందుబాటులో ఉంచాలన్నారు

## తెలంగాణ సంస్కృతి,భాషలకు సాహిత్య గౌరవం కల్పించిన మహనీయులు

# దాశరథి అవార్డ్ అయాచితం నటేశ్వరశర్మకు ప్రధానం



**హైదరాబాద జులై 21 (ప్రజా మంటలు బ్యూరో):** దాశరథి సా హిత్య అవార్డ్ 2023 గ్రహీత అయాచితం నటేశ్వర శర్మ జీవిత విశేషాలు.

సంస్కృతాంధ్ర విద్వత్కవి,శతావధాని. డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మ జననం జూలై 17,1956, కామారెడ్డి జిల్లా, మండలం, గ్రామం– రామారెడ్డి

**బిరుదులు:–** కవిరత్న,అవధాని శిరోమణి, మహెూపాధ్యాయ, విద్య వ్యాకరణ శిరోమణి.

**వృత్తి విశ్రాంత ప్రధానాచార్యుడు**

**(ప్రాచ్య విద్యా పరిషత్ ప్రాచ్య కళాశాల, కామారెడ్డి)**

**గుర్తించదగిన సేవలు: భారతీ ప్రశస్తి, ఆముక్తమాల్యద పరిశీల నము**

**పురస్కారాలు:–** తెలుగు విశ్వవిద్యాలయం నుండి అవధాన కీర్తి పురస్కారం, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సంస్కృతంలో సాహిత్య పరిశోధనకు బంగారు పతకం

**జీవిత విశేషాలు**

ఇతడు1956, జులై17న కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం, రామారెడ్డి గ్రామంలో జయలక్ష్మీదేవి, అనంతరాజశర్మ దంపతుల కు జన్మించాడు. 1966వరకు రామారెడ్డిలోనే ప్రాథమిక విద్యను అభ్యసిం చారు. 1967లోతిరుపతిలోని వేద సంస్కృత పాఠశాల లో చేరి 1973 వరకు సంస్కృత సాహిత్య, వ్యాకరణాలను చదివారు.

1977లోశ్రీవేంకటేశ్వర ఓరియెంటల్ కళాశాల నుండి వ్యాకరణ శిరోమణి పట్టాపుచ్చుకున్నారు. అనంతరం ఇతడు కామారెడ్డిలోని ప్రాకృత విద్యా పరిషత్ ఓరియెంటల్ కళాశాలలో ఉపన్యాసకునిగా అడుగుపెట్టారు. ప్రస్తుతం అదే కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. సంస్కృతాంధ్ర భాషలలో రచనలు చేస్తున్నారు. హరిదారచయితల సంఘం అనే సంస్థకు గౌరవ అధ్యక్షుడిగా ఉంటున్నా రు.జాతీయసాహి త్యపరిషత్తు, హితసాహితి వంటి సాహిత్యసంస్థలలో కీలక పదవులలో సాహిత్య వికాసానికి కృషి చేశారు.ఎందరో యువకవులకు మార్గదర్శనం చేసి కవులుగా తీర్చిదిద్దారు. సంస్కృతంలో,తెలుగులో అష్టావధానా లు,శతావధానాలు చేశారు.

**రచనలు**

1. వసంత కుమారి
2. శ్రీ గజానన స్తోత్రమ్
3. శ్రీ షోడశీ
4. భారతీప్రశస్తి
5. ఆముక్తమాల్యద పరిశీలనము
6. ఋతుగీత
7. శ్రీ శివమహిమ్నస్తోత్రవ్యాఖ్య
8. సమయ విలాసిని
9. నవ్యగీతి
10. బాలరామాయణము
11. కవితాశతకము
12. నవ్యనీతి శతకము
13. శ్రీ రాజేశ్వరశతకము
14. శ్రీ గణేశశతకము
15. శ్రీ మాతృకావర్ణమాలికా
16. శ్రీ రామగుణమణిమాల
17. ఆంధ్రతేజం
18. భారతీయ శతకము
19. ఆరురుచుల ఆమని
20. పంచశరీయమ్
21. వాణీశతకము
22. శ్రీకాలభైరవ సుప్రభాతమ్
23. శ్రీలలితాంబికాశతకమ్
24. లాస్యం
25. తాండవం
26. శ్రీ భీమేశ్వరశతకము
27. ప్రభాకరశతకమ్
28. లక్ష్మీధర వ్యాఖ్యానవైభవము
29. లక్ష్మీవిలాసము
30. భాగవతకథామృతం
31. సౌదామనీ విలాసము
32. రథాలరామారెడ్డిపేట
33. చైత్రరథం
34. జీవనయానము
35. పురుషార్థవివేచనం
36. నూటపదహారు
37. సిరినోము
38. చుక్కలు
39. శ్రీరామలింగేశ్వర హృదయము
40. ఆటవెలది
41. శతపత్రం
42. కాపర్తి వేంకటేశ్వర సుప్రభాతమ్
43. సంకష్టహర గణేశ నక్షత్రమాలిక
44. పంచతంత్ర కథామంజరి
45. శ్రీరేణుకా సుప్రభాత వ్యాఖ్య
46. శ్రీ గణపురాంజనేయ స్తుతి వ్యాఖ్య
47. శ్రీ వేంకటేశ్వర విలాసము
48. శ్రీమద్భాగవత దశమస్కంధానువాదం
49. రమణీయ శ్లోకం - కమనీయ భావం
50. శకుంతల

**బిరుదులు**

1. కవిరత్న
2. అవధానిశిరోమణి
3. మహెూపాధ్యాయ

**పురస్కారాలు**

1. 1977 - హైదరాబాద్ కళాసాహితి వారి రాష్ట్రస్థాయి ఉత్తమ కవితా పురస్కారం
2. 1979 - వేములవాడ కళాభారతి వారి రాష్ట్రస్థాయి సాహిత్యవిమర్శ పురస్కారం
3. 1980 - శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ రజతోత్సవాలలో భాగంగా ఉత్తమ కవితా పురస్కారం
4. 1983 - భారతీప్రశస్తి కవితా సంపుటికి జాతీయ సాహిత్య పరిషత్తు పురస్కారం
5. 1994 - సంస్కృతంలో ఉత్తమ సాహిత్య పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి నుండి స్వర్ణపతకం
6. 2002 - గరిశకుర్తి సాహితీ పురస్కారం
7. 2005 - స్పందన సాహితి, రాయగడ (ఒరిస్సా) వారి ఉత్తమ కవితా పురస్కారం
8. 2005 - నిజామాబాద్ జిల్లా ఉగాది ఉత్సవాలలో అవధాన పురస్కారం
9. 2009 - రంజని - విశ్వనాథ జాతీయ పద్యకవితా పురస్కారం
10. 2010 - శోభ నాథ్ సింహ్ కవితా పురస్కారం
11. 2011 - కిన్నెర కుందుర్తి వచనకవితా పురస్కారం
12. 2011 - రాష్ట్రకవి ఓగేటి సాహిత్య పురస్కారం
13. 2012 - ప్రపంచ తెలుగు మహాసభలలో జిల్లా ఉత్తమ కవి పురస్కారం
14. 2012 - పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి అవధాన కీర్తి పురస్కారం
15. 2014 - తేజ ఆర్ట్ క్రియేషన్స్, ఆలేరు వారి తేజ పురస్కారం
16. 2016 - తెలుగు విశ్వవిద్యాలయము - ప్రతిభా పురస్కారాలు (2015) - తెలుగు విశ్వవిద్యాలయం, 20 డిసెంబరు 2016.
17. 2019 - తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ ఊపురస్కారం 2016 (శకుంతల పుస్తకానికి).
18. 2023 - దాశరథి సాహితీ పురస్కారం.

# నేడే తెలంగాణ గర్వించదగ్గ సంస్కృతాంధ్ర పండితునికి దాశరథి అవార్డు ప్రధానం


## తెలంగాణ గర్వించదగ్గ సంస్కృతాంధ్ర పండితుడు, శతావధాని ఆచార్య నటేశ్వర శర్మ దాశరథి అవార్డు కు అందం తెచ్చిన కవిశ్వరుడు

**(డా.భోజన్నగారి అనసూయ)**

నిజామాబాద్ జులై 21 (ప్రజా మంటలు బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే, దాశరథి సాహిత్య పురస్కారానికి ఎన్నికైన డా. అయాచితం నటేశ్వర శర్మకు శనివారం సాయంత్రం 5గంటలకు, హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఈ అవార్డు ను అందించనున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలలో పలు అవధానాలు చేస్తూ, సాహిత్య కార్యక్రమాలలో పాల్గొంటూ, తెలుగువారికి సుపరిచుతులైన సుకవి. గత రెండుమూడు రోజులుగా రెండు తెలుగు రాష్ట్రములలో స్వర్గీయ దాశరథి అవార్డు అందుకున్న ఆచార్య అయాచితం నటేశ్వర శర్మ గారి పేరును అందరం వింటున్నాము.

అదృష్టవశాత్తు ఆచార్య నటేశ్వర శర్మ గారూ నేనూ ఒకే ఊళ్ళో ప్రస్తుత కామారెడ్డి జిల్లా రామారెడ్డి లో ఒకే ఫ్యామిలీ లాగా దాదాపు పద్దెనిమిది ఏళ్లు ఇళ్ళు వేరే అయినా కలిసి ఉన్నాము. నటేశ్వర శర్మ నాన్న అనంతరాజ శర్మ, మా నాన్న భోజేశ్వర శర్మ ఇద్దరూ రామారెడ్డి లో ఇంకా ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఉపాధ్యాయులుగా చేసినారు. వారి తల్లి జయలక్ష్మి.

శర్మ గారికి ఒక అక్క ఒక చెల్లి ముగ్గురు తమ్ముళ్లు. రామారెడ్డి పాఠశాలలో మాతో చదువుకున్న గుర్తు నాకు లేదు. నేను స్కూల్ లో చేరే సమయానికి శర్మ తిరుపతిలో సంస్కృత అధ్యయనానికి వెళ్లి ఉన్నారు.ఆ చుట్టుపక్కల ఇళ్ళల్లో వాళ్లంతా ఎప్పుడూ సర్ వాళ్ల ఇంట్లో లేదా ఇంటిముందు అరుగుమీద ముచ్చట్లు పెడుతూ ఉంటుంటిమి.తిరుపతి నుంచి సర్ వాళ్ల ఇంట్లో వాళ్ళందరికీ చక్కటి చేతిరాతతో కార్డ్సు రాసేది.అవి ఇంట్లో అందరూ మళ్లీ మళ్లీ చదువుతుంటే ఎంతో గొప్పగా తోచేది నాకు.అన్నట్టు రెండు తెలుగు రాష్ట్రాలకు తెలుసు సర్ చేతిరాత తో బాగా పేరు తెచ్చుకున్నాడు




అని. ఈనాడు అంతర్యామి ద్వారా కూడ ఎందరెందరో పాఠకులకి సర్ సుపరిచితులు. సెలవుల్లో తిరుపతి నుంచి వస్తే ఒక పండగ లాగే ఉండేది వాళ్ళింటి మరియు ఆ వీధి వాతావరణం.శర్మతో మాట్లాడడానికి చాలామంది ఉత్సాహంగా వాళ్ల ఇంట్లోనే చాలా గడిపేది. తిరుపతిలో సంస్కృత కోర్సు తర్వాత సర్ ప్రాచ్యవిద్యా కోర్సు పరీక్షలు రాసి కామారెడ్డి ఓరియంటల్ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగ జీవనాన్ని మొదలు పెట్టాడు. నా పదవ తరగతి తర్వాత నేను ఓరియంటల్ కాలేజీలో ప్రీ డిగ్రీ కోర్స్ ప్రైవేటుగా రాసి డిగ్రీ అందులో రెగ్యులర్ గా చేరిన.అప్పుడు శర్మ సంస్కృతము చెప్పారు మాకు.ఆదివారాలు కూడ క్లాసులు తీసుకునేది సర్.ఒక్కో విద్యార్థికి అర్థం అవడనికే శ్రద్ధ చూపేది.

అదే కాలేజీ విద్యార్థి అదే కాలేజ్ ప్రిన్సిపల్ కూతురు అయిన అరుణ వివాహం చేసుకున్నారు సర్.అరుణ గారు టీచర్ గా చేసినారు.ప్రస్తుతం సార్ దంపతులు ఇద్దరూ విశ్రాంత జీవనాన్ని హాయిగా భాషాభివృద్ధిలో పలుచోట్ల పుస్తక ఆవిష్కరణలలో,సాహితీ సమావేశాలలో,తెలుగు సంస్కృత మహాసభలలో గడుపుతున్నారు.వారికి ముగ్గురు అమ్మాయిలు.పిల్లలు కూడా చక్కటి విద్యా కళానైపుణ్యములతో విదేశాల్లో ఒకరు ఈ దేశంలో ఇద్దరూ రాణిస్తున్నారు. ఎవరు కొత్తగా రచనలు చేస్తున్నా వాళ్ళని ప్రోత్సహించడం ముందుమాట రాయమని అడగగానే సమయం వృధా చేయక వెంటనే రాసివ్వడం సర్ మంచి అలవాటు.

కామారెడ్డి కాలేజీలో ఎంతోమంది చేత జూష్ట్రు చేయించారు సర్.సర్ కి గానములో,చిత్ర లేఖనం లోమంచి ప్రవేశం ప్రావీణ్యత పరిపక్వత ఉన్నయి. కామారెడ్డి లో చాలా వ్యాపార సంస్థలకి సర్ అందంగా రాసి పెయింట్ చేసిన బోర్డులు ఇప్పటికి మనం చూడచ్చు.ఎన్నో పుస్తకాలు రాశారు తెలుగు సంస్కృతములో. నిత్య కృషీవలుడు నటేశ్వర శర్మ గూర్చి ఎంత చెప్పినా ఇంకా ఏదో మర్చిపోయాను అన్నదే అనిపిస్తుంది. ఒక విషయం తప్పక గుర్తుచేసుకోవాలి. అయాచితం లలిత నేను ఒకే క్లాసు, రామారెడ్డిలో. నటేశ్వర శర్మ పక్క ఇల్లే ఆ అమ్మాయి లలిత ది. ఒకే వంశానికి చెందిన పాలివాళ్లు.చాలా అవార్డులు సర్ ని వరించి వాటికే వన్నె తెచ్చుకున్నాయి.జూలై 17 న పుట్టినరోజు.ఈ పుట్టినరోజు కి కి ఇంకా విశిష్ట వ్యక్తి యొక్క పురస్కారం లభించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో సంతోషాన్ని పేరును తెచ్చిందనవచ్చు.

# ఆగ్రహించిన వరద గోదావరి - అప్రమత్తమైన అధికార గణం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, గోదావరి నది గణనీయంగా పెరిగింది. జులై మాసంలో గత ఏడాది వలె విరామం లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడం చేత, నది ఎగువ ప్రాంతాల నుండి నదిలో క్రమేపి వరద నీరు చేరుతున్న కారణంగా గోదావరి నీటిమట్టంలో గంటగంటకూ, మార్పు చోటు చేసుకుంటున్నది. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులోనికి భారీగా చేరిన ఇన్ ఫ్లో గణనీయంగా పెరగగా, తదనుగుణంగా ఇన్ ఫ్లో బట్టి అవుట్ ఫ్లో కొనసాగిస్తున్నారు. కడెం నుండి700 అడుగుల గరిష్ఠ స్థాయికి గాను, 696.500 అడుగుల ఎత్తుకు నీటిని స్థిరంగా ఉండేలా క్రమానుగతంగా 14గేట్లను ఎత్తడం ద్వారా గరిష్టంగా 1,76,489 క్యూసెక్కుల నీటిని ఉదయం నుండి వదిలారు. కడెం ద్వారా వరద నీటిని గోదావరి నది లోనికి వదలడంతో, సదరు నీరు ధర్మపురికి క్రమానుగతంగా చేరి, నీటి మట్టం అనుక్షణం పెరుగుతోంది. శుక్రవారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా వరద పరిస్థితిని అనుక్షణం తెలుసుకుని సంబంధిత అధికారులకు తగు చర్యలకై సూచనలు అందించారు. జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ ఆదేశాల మేరకు సమాచా రం అందుకున్న ధర్మపురి తహశీల్దార్ వెంకటేశ్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, సీఐ రమణ మూర్తి, ఎస్ఐదత్తాత్రి, తమ సిబ్బందిని సమన్వయ పరిచే విధంగా ఉపక్రమించి, అనుక్షణం సమాచారాన్ని ప్రాజెక్టుల అధికారుల ద్వారా



కుని,ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ, దేవస్థానం మైకులలో ప్రకటింప చేస్తూ, తీరవాసులను అప్రమత్తం చేసే గైకొన్నారు. గోదావరి నదిలో, భక్తుల స్నానాలను క్రమబద్దీకరిం ప్రవాహం వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. తీర ల ప్రజలను అప్రమత్తం చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్, స్వయంగా గోదావరి నది వద్దకు చేరుకుని, వరద ని చూసి, సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. రాత్రి ానికి నదీ ఒడ్డున గల సంతోషిమాత ఆలయం కింద నీరు పుష్కర స్నాన ఘట్టాల పైనుండి నీరు ప్రవహించింది.

# ఊరంతా ఉచితంగా చేపల పంపిణీ

ద్వారకాతిరుమల, : గ్రామంలోని పంచాయతీ చెరువులో పెంచిన చేపలను సర్పంచ్ ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేశారు. సర్పంచ్ బొండాడ నాగభూషణం ఆయన కుమారుడు వెంకన్నబాబుఇంటింటికి వెళ్లి చేపలను అందజేశారు. మండలంలోని గొల్లగూడెం పంచాయతీ చెరువును లీజుకిస్తే చేపంల పెంపకానికి వినియోగించే వ్యర్థాలు, ఇతర పదార్థాల వల్ల చెరువు కలుషితమవుతుందని సర్పంచ్ భావించారు. ఆయనే నిర్ణయించిన మొత్తం పంచాయతీకి చెలించి చెరువు లీజుకు తీసుకున్నారు. సహజ సిద్దమైన

తో చేపలను పెంచారు. ఎటువంటి రసాయనాలు, వ్యర్థాలు చెరువును పరిరక్షించారు. ఆదివారం చెరువులో చేపలు పట్టుబడి రం వాటిని చెరువు గట్టుపై దేవత వద్ద ఉంచి పూజలు చేశారు. ల అందరి ఇంటి పన్ను మొత్తాన్ని సర్పంచ్ నాగభూషణం పంచా చెల్లించారు. ఇంటింటికి వెళ్లి చేపలను అందజేయడంతో పాటు న్ను రశీదులు కూడా గ్రామస్తులకు అందజేశారు. గొల్లగూడెం ంతా చేపల పులుసుతో ఘుమఘుమలాడింది.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మంచిర్యాల : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా సివిల్ సప్లయి అధికారి ప్రేంకుమార్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బెల్లంపల్లి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రకృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, ప్లాస్టిక్‌ను, ఇతర వ్యర్థాలను నిషేధించాలన్నారు. ముందు తరాలకు సహజ వనరులను పెంచి వారికి ఆర్థిక వనరులుగ మార్చి అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంధనాన్ని పొదుపుగా వాడితే కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. సేవ్ ఎర్త్ నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ డీజీఎం బాలాజీ, జిల్లా గ్యాస్ డీలర్ల సంఘం నాయకుడు రాచకొండ వెంకటేశ్వర్ రావు(బుజ్జన్న), ఐవోఎస్ ప్రతినిధులు, ఇండియన్ గ్యాస్ డీలర్లు ఆర్. సుభాష్‌రావు, వెంగల్‌రావు, నరేందర్, రాజశేఖర్, అగస్త్యన్ తది తరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

ఆమనగల్లు : అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ వినూత్న పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారారూ. 1.48 లక్షలు మంజూరయ్యాయి.ఈమేరకు నగరంలోని ఆయన నివాసంలో బాధిత కుటుంబాలకు జైపాల్‌యాదవ్ చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా నాగిళ్ల గ్రామంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో క్రీడా దుస్తులను ఆవిష్కరించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో శరవేగంగా సాగుతున్నాయన్నారు. క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు శ్రీనివాసయాదవ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాడ్గుల వైస్‌ఎం పీపీ శంకర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నాయకులు లాలయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల సాగర సంగమం..



ఎన్ని తరాలు మారిన సరే ప్రేక్షకుల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకుంది ఈ సినిమా.. 40 ఏళ్ల క్రితం సినిమా గురించి ఎప్పుడు తలుచుకున్నా ఒకే రకమైన భావన.. అదే కళాతపస్వి దర్శకత్వం వహించిన అద్భుత దృశ్య కావ్యం సాగర సంగమం. కె.విశ్వనాథ్ దర్శకత్వంలో ఏడిద నాగేశ్వరరావు నిర్మాతగా వ్యవహరించిన సాగర సంగమం సినిమాలో కమల్ హాసన్ జయప్రద నటించారు. ఆ సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువే అనిపించేలా విశేషాలు ఉన్నాయి. సినిమాలో కమల్ హాసన్ నటన ఇళయరాజా సంగీతం కె విశ్వనాథ్ దర్శకత్వం అన్ని అలా సమపాళ్లలో కుదిరాయి. ఈ సినిమాకు జంధ్యాల మాటలు మరో హైలెట్ అని చెప్పొచ్చు. ఇళయరాజా సంగీతానికి వేటూరి సాహిత్యం సంగీత ప్రియులను అలరించాయి. సాగర సంగమం సినిమా తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒక గొప్ప సినిమా. జూన్ 3 1983లో ఈ సినిమా విడుదలైంది. తమిళంలో సలంగై ఒలి.. తెలుగులో సాగర సంగమం.. మలయాళంలో సాగర సంగమం గా ఒకే రోజు రిలీజైంది. నేటికి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా అప్పటికీ ఇప్పటికీ ఎంతోమంది మనసుల్లో నిలిచిపోయిన సినిమా. అప్పటికే శంకరాభరణం సినిమా చేసిన కె విశ్వనాథ్ ఏడిద నాగేశ్వరరావు కాంబినేషన్ లో వచ్చిన మరో అద్భుత కళా ఖండం సాగర సంగమం. 100 ఏళ్ల భారతీయ సినిమా సందర్భంగా అఔఔ ఎఃఔ లిస్ట్ ఆఫ్ 100 గ్రేటెస్ట్ ఇండియన్ ఫిలిమ్స్ ఆఫ్ ఆల్ టైం లో ఇది 13వ స్థానం దక్కించుకుంది. ఇక్కడ మాత్రమే కాదు రష్యన్ భాషలో కూడా అనువదించబడి ఆ టైం లోనే అక్కడ 400 థియేటర్ లో రిలీజై సూపర్ హిట్ అందుకున్న తొలి తెలుగు సినిమా సాగర సంగమం. కేవలం శతదినోత్సవమే కాదు ఎన్నో కేంద్రాల్లో సిల్వర్ జూబ్లీ గోల్డెన్ జూబ్లీ కూడా జరుపుకుంది సాగర్ సంగమం. బెంగళూరులో 511 రోజులు ఒకే థియేటర్ లో ప్రదర్శించబడ్డ సినిమా సాగర సంగమం. ఈ సినిమా రిలీజ్ తర్వాత ఎంతోమంది క్లాసికల్ డాన్స్ మీద ఆసక్తి పెంచుకున్నారు. ఎన్నో సినిమాల్లో నటించిన కమల్ హాసన్ తన మనసుకి నచ్చిన సినిమాల్లో సాగర సంగమం పేరు ముందు చెబుతా రు.

ఈ సినిమాకు సంగీతం అందించినందుకు ఇళయరాజాకు జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సినిమాలో పాటలు పాడినందుకు గాను ఎస్.పి బాల సుబ్రహ్మణ్యం కి కూడా నేషనల్ అవార్డు వచ్చింది. తెలుగు సినిమాల్లో ఆల్ టైం క్లాసిక్ గా చెప్పుకునే సినిమాల్లో ఒకటిగా సాగర్ సంగమం ఉంటుంది. ఈ సినిమా శతదినోత్సవ కార్యక్రమానికి బాలీవుడ్ తారలు రాజ్ కపూర్ సునీల్ దత్ రాజేంద్ర కుమార్ వచ్చారు. 40 ఏళ్లు కాదు మరో 100 ఏళ్ల తర్వాత కూడా సాగర సంగమం గురించి ఎప్పటికీ ప్రత్యేకంగా చెప్పుకుంటారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# లావణ్య వరుణ్ ప్రేమ కు కారణమైన డైరెక్టర్ ఎవరంటే?



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి ప్రేమ లో ఉన్నారని.. త్వరలో నిశ్చితార్థం చేసుకోబోతున్నారంటూ వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ ఈ నెల 9వ తేదీన ఇరు కుటుంబాల సమక్షంలో ఎంగేజ్మెంట్ చేసుకోబోతున్నట్లు కథనాలు అయితే వెలువడ్డాయి. ఇందుకు కావాల్సిన పనులు కూడా ఇప్పటికే మొదలయ్యాయని సమాచారం. అయితే వీరి ప్రేమ కు సంబంధించిన ఇంట్రెస్టింగ్స్ విషయాలు నెట్టింట వైరల్ గా మారాయి. అసలు విషయం ఏమిటంటే.... వీరి ప్రేమ కు ఓ ప్రముఖ డైరెక్టర్ కారణమట. ఆయన ఎవరో కాదు... ఒకప్పటి స్టార్ డైరెక్టర్ శ్రీను వైట్ల. కామెడీ తో తన మార్క్ లెవెల్ సినిమాలు తెరకెక్కించే ఈయన.. ఈ జంట ప్రేమ కు కారణమయ్యారట. లావణ్య వరుణ్ కాంబోలో 2017లో శ్రీను వైట్ల దర్శకత్వంలో మిస్టర్ వచ్చింది. ఈ సినిమా సమయంలోనే లావణ్య వరుణ తేజ్ ల మధ్య ప్రేమ పుట్టినట్లు తెలుస్తోంది. ఈ రకంగా వీరిద్దరి మధ్య ప్రేమ పుట్టడానికి శ్రీను వైట్లనే కారణం అంటూ సోషల్ మీడియా లో నెటిజన్లు ఫన్నీగా మీమ్స్ చేస్తున్నారు. ఇక శ్రీను వైట్ల కామెడీ చిత్రాలు... మీమర్స్ బాగే వాడేస్తుంటారు. అలాంటిది ఇప్పుడు ఫన్నీ కోసం వీరి ప్రేమకు శ్రీను వైట్లనే కారణమంటూ మీమ్స్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే.. మరోవైపు వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠిల నిశ్చితార్థ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలుస్తోంది. వీరి పెళ్లికి సినీ పెద్దల ను కూడా ఆహ్వానించినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్. ఇక వరుణ్ తేజ్ ముకుంద సినిమా తో టాలివుడ్ లోకి ఎంట్రి ఇవ్వగా.. లావణ్య త్రిపాఠితో కలిసి చేసిన సినిమాలు ఒకటి అంతరిక్షం కాగా మరొకటి మిస్టర్. సినిమా సినిమా కు తనదైన వైవిధ్యం మార్క్ తో దూసుకెళ్తున్నాడు వరుణ్ తేజ్. గతేడాది ఎఫ్3 తో వెంకటేష్ తో కలిసి హంగామా చేసిన వరుణ్ ప్రస్తుతం గాండీవధారి అర్జునుడు సినిమా లో నటిస్తున్నాడు. ఈ సినిమా కు అర్జున్ వర్మ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా పై మెగా ఫ్యాన్స్ భారీ అంచనాలు అయితే పెట్టుకున్నారు. సాలిడ్ హిట్ పక్కా అంటున్నారు. చూడాలి మరి.




# 'విక్రమార్కుడు' సీక్వెల్ ఛాన్స్ రష్మిక కొట్టేసిందా?



టాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'విక్రమార్కుడు' బాలీవుడ్ లో రీమేక్ రూపంలోనూ సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అక్షయ్ కుమార్ కథానాయకుడిగా 'రౌడీ రాథోడ్' టైటిల్ తో తెరకెక్కిన సినిమా అక్కడా సంచలన విజయాన్ని నమోదు చేసింది. 2012 లో రిలీజ్ అయిన సినిమా బాలీవుడ్ హయ్యెస్ట్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తాజాగా 11 ఏళ్ల విరామం తర్వాత ఈ సినిమా కి సీక్వెల్ కి రంగం సిద్దమవుతుంది.ఈ సీక్వెల్ లో అక్షయ్ కుమార్ స్థానంలో షాహిద్ కపూర్ హీరో గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. రౌడీ రాథోడ్ కి దర్శకత్వం వహించిన ప్రభుదేవా స్థానంలో సీక్వెల్ కి అనీష్ బజ్మీ బాధ్యతలు తీసుకున్నట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్ తో చిత్రాన్ని రూపొందించేందు కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక సినిమా లో హీరోయిన్ నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్నని ఎంపిక చేసినట్లు సమాచారం. రష్మిక చలాకీ తనంతో పాత్రకు మరింత వన్నె తీసుకొస్తుంది అన్న కాన్ఫిడెన్స్ తో అనీష్ ఆమె వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇదే గనుక నిజమైతే అమ్మడికి జాక్ పాట్ లాంటి అవకాశమే. బాలీవుడ్ లో ఇప్పుడిప్పుడే బిజీ అవుతుంది. నటిగా నిరూపించుకునే అవకాశం ఏది వచ్చినా విడిచి పెట్టడం లేదు. ప్రస్తుతం రణబీర్ కపూర్ సరసన రొమాన్స్ చేస్తుంది. సందీప్ రెడ్డి వంగ తెరకెక్కిస్తున్న సినిమా పై అంచనాలున్నాయి. ఇందులో మరోసారి రొమాంటిక్ రష్మికని కాస్తా ఘాటుగానే చూపించబోతున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇంతలోనే రీమేక్ ఆఫర్ తో మరోసారి బాలీవుడ్ మీడియా లో రష్మిక పేరు హాట్ టాపిక్ గా మారింది. రష్మిక సినిమా కి డేట్లు కూడా కేటాయించినట్లు వినిపిస్తుంది. ప్రస్తుతం రౌడీ రాథోడ్ -2కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ మొత్తం పూర్తయినట్లు తెలిసింది. యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందనున్న ఈ సీక్వెల్కు బాలీవుడ్ అగ్ర దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు సమాచారం.


# ఏడాది పూర్తి చేసుకున్న విక్రమ్




సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున తమిళంలో ఓ సంచలనం జరిగింది. ఆ సంచలనం పేరు విక్రమ్. లోకనాయకుడు కమల్ హాసన్ నటించిన ఈ సినిమా ఏడాది క్రితం విడుదలై బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన రికార్డులు అన్నీ ఇన్నీ కావు. రోబో 2.0 తర్వాత ఐదేళ్లకు ఈ సినిమా తమిళ ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఒక్క తమిళంలోనే కాదు విడుదలైన అన్ని భాషల్లోనూ కోట్లు కొల్లగొట్టింది. లోకేష్ కనగరాజ్ టేకింగ్, నటీనటులు ఫర్ ఫార్మెన్స్ కు ప్రేక్షకులు వెర్రెత్తిపోయారు. వందేళ్ళ కోలీవుడ్ సినిమా చరిత్రలో అత్యధిక మంది వీక్షించిన తమిళ సినిమాగా విక్రమ్ మూవీ సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ చిత్రంలో మలయాళ స్టార్ ఫాహాద్ ఫాజిల్, తమిళ స్టార్ విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో నటించారు. సూర్య రోలెక్స్ పాత్రలో 5 నిమిషాలు మెరిసాడు. సూర్య పాత్ర సినిమాకే హైలేట్ అని చెప్పవచ్చు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేష నల్ బ్యానర్పై ఆర్. మహేంద్రన్తో కలిసి కమల్ స్వీయ నిర్మాణంలో తెరకెక్కించాడు. శనివారంతో ఈ సినిమా ఏడాది పూర్తి చేసుకుంది.

# ఆదిపురుష్ ఓవరాల్ బిజినెస్ ఎంతంటే?






డార్లింగ్ ప్రభాస్ హీరోగా ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కి జూన్ 16న ప్రేక్షకుల ముందుకి రాబోతోన్న పాన్ ఇండియా మూవీ ఆదిపు రుష్. ప్రభాస్ శ్రీరాముడిగా కృతి సనన్ సీతాదేవిగా కనిపించబోతూ ఉండగా సైఫ్ ఆలీఖాన్ లంకేష్ రావణ్ పాత్రలో దర్శనం ఇస్తున్నాడు. ఇదిలా ఉంటే భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్ తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. దీంతో బిజినెస్ కూడా మూవీపై గట్టిగానే జరిగిందని తెలుస్తోంది. ఓవరాల్ గా ఐదు భాషలలో ఈ సినిమాపై ఏకంగా 550 కోట్ల బిజినెస్ జరిగిందంట. ఓ విధంగా చెప్పాలంటే బాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద బిజినెస్. ఈ సినిమా డిజిటల్ శాటిలైట్ రూపంలో 250 కోట్ల రూపాయిలు ఇప్పటికే నిర్మాతకి వచ్చేశారు. ఇక తెలుగులో 185 కోట్లకి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ రైట్స్ ని సొంతం చేసుకుంది. హిందీ ఓవర్సీస్ తో పాటు ఇతర భాషలలో టి-సిరీస్ నుంచి భూషణ్ కుమార్ సొంతంగా రిలీజ్ చేసుకుంటున్నారు.ఇక ఈ సినిమా మ్యూజిక్ రైట్స్ కూడా టి-సిరీస్ ఉంచుకుంది. తమిళ్ మలయాళం కన్నడ హిందీ భాషలలో లోకల్ డిస్ట్రిబ్యూటర్స్ కి ఫ్యాన్సీ రేటుకి ఏరియా వైజ్ గా రైట్స్ ని తీసుకున్నారు. ఇలా మొత్తం లెక్కల ప్రకా రం చూసుకుంటే 550 కోట్ల బిజినెస్ ఆదిపురుష్ పై జరిగిందంట. ఈ మూవీ కోసం సుమారు 350 కోట్ల బడ్జెట్ భూషణ్ కుమార్ పెట్టారు. అయితే డిజిటల్ శాటిలైట్ రైట్స్ ద్వారానే 75 శాతం బడ్జెట్ రికవరీ అయ్యింది. దీంతో వారం రోజుల పాటు మంచి టాక్ తెచ్చుకొని థియేటర్స్ లో కరెక్ట్ గా ఆడితే నిర్మాతకి టేబుల్ ప్రాఫిట్ రావడం ఖాయం అని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. మరి భారీ బ్రేక్ ఎవెన్ టార్గెట్ తోనే థియేటర్స్ లోకి రాబోతోన్న ఈ మూవీ ప్రేక్షకులని ఏ మేరకు ఎంటర్టైన్ చేస్తోందనేది వేచి చూడాలి. ఇక జూన్ 6 నుంచి తిరుపతిలో ప్రీరిలీజ్ ఈవెంట్ తో సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ చేయబోతున్నారు.దేశ వ్యాప్తంగా సినిమాపై హైప్ క్రియేట్ చేసే విధంగా గట్టిగానే ప్రమోషన్ యాక్టివిటీస్ ప్లాన్ చేసారంట. అలాగే ప్రీరిలీజ్ రోజున సెకండ్ ట్రైలర్ ని కూడా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com